# శుభోదయం!

ప్రతీ అక్షరం..ప్రజా సమరం......!

WWW.SUBHODAYAMDAILY.COM

హైదరాబాద్ , సంపుటి : 01, సంచిక : 206, పేజిలు : 08, ఎడిటర్ : వి. శ్రీనివాసరావు ( 9491020055) ఆదివారం - 06 - అక్టోబర్ - 2024

## 27 ఏళ్ల తర్వాత ఇరానీ కప్ గెలిచిన ముంబయి

లక్నో వేదికగా ముంబయి, రెస్టాఫ్ ఇండియా మ్యాచ్

మ్యాచ్ డ్రా కావడంతో తొలి ఇన్నింగ్స్ ఆధిక్యం ఆధారంగా విజేతగా ముంబయి

ఓవరాల్‌గా ఇరానీ ట్రోఫీని 15 సార్లు గెలిచిన ముంబయి జట్టు

సర్ఫరాజ్ ఖాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు



2

## ఇరాన్ అణ్వాయుధ ప్లాంట్ లను ముందు ధ్వంసం చేయండి.. ఇజ్రాయెల్ కు ట్రంప్ సూచన

మిగతా లక్ష్యాల సంగతి తర్వాత చూసుకోవచ్చన్న మాజీ ప్రెసిడెంట్

నార్త్ కరోలినాలో జరిగిన ఎన్నికల ప్రచార సభలో వ్యాఖ్యలు

ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై దాడిని సమర్థించబోనన్న అమెరికా ప్రెసిడెంట్ బైడెన్



2

## తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్.. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

తెలుగు రాష్ట్రాల్లో ఎండ తాకిడి భారీగా

ఆటు ఏపీ, ఇటు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది



# మనకి ఆ బాధ్యత లేదా..? : సీఎం రేవంత్ సూటి ప్రశ్న

20 ఏళ్లు ప్రతిపక్షంలో ఉన్న తనకి పేదల బాధ ఎలా ఉంటుందో తెలుసని సీఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్ మురికితో మూసీ నిండిపోయి ఆ విషవాయువులు నల్గొండ ప్రజలకు విషంగా మారుతోంది

నల్గొండని ఆదుకోవాల్సిన బాధ్యత కూడా మనదే కదా

కేవలం ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన తప్ప వేరే ఆలోచనే లేదు" అని సీఎం



హైదరాబాద్ : పేదోడి బాధ ఎలా ఉంటదో తనకి తెలుసని, జీవి తాంతం కష్టపడి కట్టుకున్న ఇల్లు కూలిపోతే వాళ్ల బాధ ఎలా ఉంటుందో తాను అర్థం చేసుకోగలనని, 20 ఏళ్ల ప్రతిపక్షంలో ఉన్న తనకి పేదల బాధ ఎలా ఉంటుందో తెలుసని మిగతా..2లో

## రేవంత్ ను టార్గెట్ చేస్తూ.. కేటీఆర్ భారీ ట్వీట్



2లో

- మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరని ప్రశ్నించిన కేటీఆర్
- రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరని ప్రశ్న
- పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా ఉంచలేరా? అని విమర్శ

## ఇది నా విజయమో, వైసీపీ విజయమో అనుకోవడంలేదు



2

తిరుమల లడ్డూ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు

స్వతంత్ర సిట్ ఏర్పాటుకు ఆదేశాలు

న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందన్న వైవీ సుబ్బారెడ్డి

అమరావతి : తిరుమల లడ్డూ వ్యవహారంలో సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించడంపై మిగతా..2లో

## తిరుమలకు పూర్వవైభవం తేవాలి.. అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష



- పద్మావతి అతిథి గృహంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో, అదనపు ఈవో సహా ఇతర అధికారులు హాజరయ్యారు
- ఈ సమీక్షలో చంద్రబాబు అధికారులకు కీలక సూచనలు చేశారు
- ప్రశాంతతకు ఎక్కడా భంగం కలగకూడదని, ఏ విషయంలోనూ రాజీ పడొద్దని, తిరుమలకు పూర్వ వైభవం తేవాలని సూచించారు



2లో

## 'మెట్రో' ఉచిత పార్కింగ్ కల్పించాల్సిందే.. యువజన సంఘాల డిమాండ్

ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కొనసాగించాలని ఎండీకి యువజన సంఘాలు డిమాండ్

మెట్రో ప్రయాణికులు సంయుక్తంగా నాగోల్ మెట్రోస్టేషన్ వద్ద నిరసన

దీనిపై సంస్థ సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు

## రేవంత్‌రెడ్డి చేసేది ఫోర్త్ సిటీ కాదు.. ఫోర్ బ్రదర్స్ సిటీ



ఫోర్ బ్రదర్స్ సిటీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు

కందుకూరు వద్ద నిర్వహించి రైతు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు

రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు

ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటూ దొంగ నాటకాలు ఆడుతున్నారని కామెంట్

హైదరాబాద్ : : ముచ్చర్ల కేంద్రంగా సీఎం రేవంత్‌రెడ్డి చేసేది ఫోర్త్ సిటీ కాదని.. ఫోర్ బ్రదర్స్ సిటీ అని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆరోపించారు. ఇవాళ ఆయన మహేశ్వరం మిగతా..2లో

## మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ... మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి



2లో

- మూసీ ప్రక్షాళన చేపట్టిన రేవంత్ ప్రభుత్వం
- మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ సర్కారు అండగా ఉంటుందన్న సీఎం రేవంత్ రెడ్డి
- మూసీ బఫర్ జోన్ లో ఉన్నవాళ్లు ఆందోళన చెందవద్దని సూచన
- సూచనలు, సలహాలు ఇవ్వాలని బీఆర్ఎస్ నేతలకు విజ్ఞప్తి

## తిరుమలలో రూ.13.40 కోట్లతో వకుళమాత వంటశాల...

## ప్రారంభించిన సీఎం చంద్రబాబు

వకుళమాత వంటశాల ద్వారా రోజుకు 1.25 లక్షల మందికి ఆహారం

తిరుమలలో ప్రక్షాళన ప్రారంభించామన్న చంద్రబాబు

భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు అందిస్తామని వెల్లడి

అమరావతి : తిరుమలలో రూ.13.40 కోట్లతో నిర్మించిన వకుళామాత వంటశాలను సీఎం చంద్రబాబు నేడు ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. రోజుకు 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చని వెల్లడించారు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత





వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవల ందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు

తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవలందించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు. "ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది... ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు, మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది

## డిప్యూటీ సీఎంల మధ్య సనాతన వార్.. చిరును ట్యాగ్ చేస్తూ అనుచరుల పోస్టులు!



- వారాహి డిక్లరేషన్ సభలో సనాతన ధర్మంపై పవన్ కీలక వ్యాఖ్యలు
- ఆ వ్యాఖ్యలతో పరోక్షంగా ఉదయనిధి స్టాలిన్‌కు హెచ్చరిక
- గతంలో సనాతన ధర్మంపై ఉదయనిధి స్టాలిన్ వివాదాస్పద వ్యాఖ్యలు
- సోదరుడి ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి అంటూ చిరును మధ్యలోకి లాగిన స్టాలిన్ అనుచరులు

శుభోదయం
ఆదివారం - 06 - అక్టోబర్ - 2024

## 27 ఏళ్ల తర్వాత ఇరానీ కప్ గెలిచిన ముంబయి

న్యూఢిల్లీ : ముంబయి జట్టు ఇరానీ కప్ విజేతగా నిలిచింది. రెస్టాఫ్ ఇండియాతో జరిగిన మ్యాచ్ డ్రా కావడంతో తొలి ఇన్నింగ్స్‌లో ఆధిక్యం ఆధారంగా ముంబయి విజేతగా అవతరించింది. దీంతో 27 ఏళ్ల తర్వాత ఆ జట్టు ఈ ట్రోఫీని సాధించినట్లైంది. ఇక ఓవరాల్‌గా ముంబయి జట్టు ఇరానీ ట్రోఫీని 15 సార్లు గెలిచింది. మ్యాచ్ విషయానికి వస్తే... తొలి ఇన్నింగ్స్‌లో ముంబయి 537 పరుగుల భారీ స్కోర్ చేసింది. ముంబయి బ్యాటర్లలో సర్ఫరాజ్ ఖాన్ అజేయ ద్విశతకం (222 నాటౌట్) సాధించగా.. కెప్టెన్ అజింక్య రహానే (97) త్రుటిలో సెంచరీ చేజార్చుకున్నాడు. మరో బ్యాటర్ శ్రేయస్ అయ్యర్ అర్ధ శతకం (57)తో రాణించాడు. అనంతరం మొదటి ఇన్నింగ్స్ ప్రారంభించిన రెస్టాఫ్ ఇండియా 416 పరుగులకు ఆలౌట్ అయింది. అభిమన్యు ఈశ్వరన్ భారీ శతకం (191) సాధించగా, ధ్రువ్ జురెల్ (93)కు కొద్దిలో సెంచరీ చేజారింది. ఆ తర్వాత రెండో ఇన్నింగ్స్‌లో ముంబయి జట్టు ఆఖరిదైన ఐదో రోజు 8 వికెట్లకు 329 పరుగులు చేసింది. ఆ జట్టులో తనుష్ కొటియన్ అజేయ శతకం (114 నాటౌట్) చేయగా, పృథ్వీ షా (76), మోహిత్ (51 నాటౌట్) అర్ధ శతకాలతో రాణించారు. అయితే, మ్యాచ్ ఫలితం తేలే అవకాశం లేకపోవడంతో డ్రాగా ముగిస్తున్నట్లు ప్రకటించారు. డబుల్ సెంచరీతో మెరిసిన ముంబయి ఆటగాడు సర్ఫరాజ్ ఖాన్‌కు 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు దక్కింది.

## ఇరాన్ అణ్వాయుధ ప్లాంట్ లను ముందు ధ్వంసం చేయండి.. ఇజ్రాయెల్ కు ట్రంప్ సూచన

న్యూఢిల్లీ, : ఇజ్రాయెల్ ప్రతీకార దాడులలో హిజ్బుల్లా, హమాస్ సంస్థలకు చెందిన కీలక నేతలు చనిపోయిన విషయం తెలిసిందే. దీంతో ఇరాన్ స్పందించి ఇజ్రాయెల్ పైకి మిసైళ్ల వర్షం కురిపించింది. దాదాపు 200 మిసైళ్లను ప్రయోగించి హెచ్చరికలు పంపింది. దీంతో మధ్యప్రాచ్యంలో ఉద్రిక్తతలు నెలకొన్నాయి. ఇరాన్ దాడిపై ప్రస్తుతం ఇజ్రాయెల్ మౌనంగా ఉన్నప్పటికీ ప్రతీకార దాడులు తప్పకుండా చేస్తుందని ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. ఈ నేపథ్యంలోనే అమెరికా మాజీ ప్రెసిడెంట్, ప్రస్తుతం మరోసారి పోటీ పడుతున్న రిపబ్లికన్ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ తాజాగా స్పందించారు. ఇరాన్ పై ప్రతీకార దాడుల విషయంలో ఇజ్రాయెల్ కు కీలక సూచన చేశారు. ప్రతీకార దాడులను ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలతో మొదలు పెట్టాలని ట్రంప్ సూచించారు. ఇప్పుడున్న పరిస్థితుల్లో ప్రపంచం అంతటికీ అణ్వాయుధాలతోనే ముప్పు పొంచి ఉందని గుర్తుచేశారు. అందుకే ముందుగా ఇరాన్ అణు కేంద్రాలను ధ్వంసం చేయాలని, ఆపై మిగతా టార్గెట్లపై దృష్టి సారించవచ్చని పేర్కొన్నారు. ఈ విషయంలో అమెరికా ప్రెసిడెంట్ జో బైడెన్ స్పందన సరికాదని విమర్శించారు. ఇటీవల మీడియా అడిగిన ప్రశ్నలకు జవాబిస్తూ ప్రెసిడెంట్ బైడెన్.. ఇరాన్ అణ్వాయుధ కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడులు చేయాలన్న ఆలోచనను తాను సమర్థించబోనని చెప్పారు. దీనిని ట్రంప్ తప్పుబట్టారు.. ప్రపంచానికి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ముందు అణుకేంద్రాలపైనే దాడి చేయాలని ఇజ్రాయెల్ కు సూచించారు.

## తెలుగు రాష్ట్రాలకు బిగ్ అలర్ట్.. నాలుగు రోజుల పాటు భారీ వర్షాలు

హైదరాబాద్ : గత రెండు రోజులుగా తెలుగు రాష్ట్రాల్లో ఎండ తాకిడి భారీగా పెరిగిపోయింది. దీంతో పల్లెలు, పట్టణ ప్రాంతాల్లో ఉక్కపోతతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆకాశంలో మేఘాలు ఉన్నప్పటికి వర్షాలు మాత్రం ఎక్కడో ఒక చోట మాత్రమే కురుస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో వాతావరణ శాఖ తెలుగు రాష్ట్రాలకు అలర్ట్ జారీ చేసింది. బంగాళాఖాతంలో ఈ రోజు ఏర్పడిన అల్పపీడనం కారణంగా ఆటు ఏపీ, ఇటు తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. ఈ అల్పపీడనం కారణంగా రాయలసీమలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని, అలాగే పలు జిల్లాల్లో మోస్తారు వర్షాలు కురుస్తాయని అలర్ట్ జార్ట్ రీ అయింది. దీంతో పాటు.. తెలంగాణలోనూ రానున్న 4 రోజుల్లో మోస్తారు వర్షాలు కురిసే అవకాశం వాతావరణ శాఖ అంచనా వేసింది. ఇదిలా ఉండే శుక్రవారం సాయంత్రం రాష్ట్రంలోని పలు జిల్లాలతో పాటు హైదరాబాద్ మహానగరంలోని పలు ప్రాంతాల్లో ఒక్కసారిగా భారీ వర్షం కురిసింది. దీంతో లోతట్టు ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనగా.. వరద కారణంగా కీలక మార్గాల్లో భారీగా ట్రాఫిక్ జామ్ ఏర్పడింది.

## మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ... మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి

హైదరాబాద్ : గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల ఆక్రమణలు, మూసీ నది పరీవాహక ప్రాంతంలో ప్రక్షాళనపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీవ్రస్థాయిలో దృష్టిసారించిన సంగతి తెలిసిందే. ఈ క్రమంలో, మూసీ పరీవాహక ప్రాంతంలో ఏళ్ల తరబడి నివాసం ఉంటున్న వారు, ఇప్పుడు తమ ఇళ్లను కోల్పోనున్నారు. వారిలో నెలకొన్న ఆందోళనలను తొలగించేందుకు సీఎం రేవంత్ రెడ్డి ప్రయత్నించారు. ఓ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, మూసీ బఫర్ జోన్ లో ఉన్నవాళ్లు ఆందోళన చెందవద్దని సూచించారు. మూసీ నిర్వాసితులకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. వరదల నుంచి రక్షించేందుకే మూసీ ప్రక్షాళన చేపడుతున్నామని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. మూసీ నిర్వాసితులకు రూ.10 వేల చొప్పున కేటాయించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ప్రకటించారు. "పాలనలో తమకు పదేళ్ల అనుభవం ఉందని బీఆర్ఎస్ పార్టీ చెప్పుకుంటోంది. మీ ఆస్తులేమీ ఇవ్వొద్దు కానీ, మీ అనుభవాన్ని పేదల కోసం ఉపయోగించండి... రండి, అం దరం కూర్చుని మాట్లాడుదాం... పేదల కోసం ఏం చేయగలమో చర్చిద్దాం. జీవితాంతం కష్టపడిన సొమ్ముతో కొనుక్కున్న ఆస్తి కోల్పోతే పేదలకు తప్పకుండా దుఃఖం ఉంటుంది... ఆ విషయం నాకు తెలియదా? భూమి బద్దలై చచ్చిపోతే బాగుండు అనేంతగా పేదలకు బాధ ఉంటుంది. 20 ఏళ్లుగా ప్రతిపక్షంలో ఉన్నాను... పేదల బాధ ఎలా ఉంటుందో తెలియకుండానే ఇంత దూరం వచ్చానా? ఇప్పుడు ఫాంహౌస్ లను కాపాడు కు నేందుకు పేదలను రెచ్చ గొడుతున్నారు. పేదలను రెచ్చగొట్టడం కాదు... ఆక్రమణలపై ఏం చేద్దామో సూటిగా చెప్పండి" అంటూ బీఆర్ఎస్ నేతలను ఉద్దేశించి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు. బీఆర్ఎస్ ఖాతాలో రూ. 1,500 కోట్లు ఉన్నాయని, బీఆర్ఎస్ చేసిన దోపిడీలో 10 శాతం తిరిగి ఇచ్చినా పేదలు బాగుపడతారని పేర్కొన్నారు.ద

## డిప్యూటీ సీఎంల మధ్య సనాతన వార్.. చిరును ట్యాగ్ చేస్తూ అనుచరుల పోస్టులు!

అమరావతి : ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, తమిళనాడు డిప్యూటీ సీఎం ఉదయనిధి స్టాలిన్ మధ్య సనాతన ధర్మం వివాదం ముదురుతోంది. గురువారం నాడు తిరుపతిలో వారాహి డిక్లరేషన్ సభలో జనసేనాని పవన్ కల్యాణ్ సనాతన ధర్మంపై చేసిన వ్యాఖ్యలు పరోక్షంగా ఉదయనిధి స్టాలిన్‌ను హెచ్చరించినట్లైంది. గతంలో ఉదయనిధి స్టాలిన్ మాట్లాడుతూ, సనాతన ధర్మం వైరస్ లాంటిదని దాన్ని నాశనం చేయాల్సిన అవసరం ఉందని వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారిన విషయం తెలిసిందే. దీనిపై అప్పట్లో దేశవ్యాప్తంగా పెద్ద చర్చ జరిగింది కూడా. ఆ వ్యాఖ్యలను తిరుపతిలో పవన్ కల్యాణ్ గుర్తు చేస్తూ... సనాతన ధర్మం ఒక వైరస్ దాన్ని నాశనం చేస్తానని ఒక యువనేత అంటున్నాడు. నీలాంటోళ్లు చాలామంది వచ్చారు. చరిత్రలో కలిసి పోయారని వ్యాఖ్యానించడం వివాదాస్పదంగా మారింది. ఇక శుక్రవారం నాడు ఉదయనిధి స్టాలిన్‌ను పవన్ వ్యాఖ్యలపై మీడియా ప్రతినిధులు ప్రశ్నించగా వేచిచూద్దాం ఏం జరుగుతుందో అని చెప్పి వెళ్లిపోయారు. ఈ వ్యవహారం ఇప్పుడు సోషల్ మీడియాలో దుమారం రేపుతోంది. జనసేనాని లక్ష్యంగా డీఎంకే పార్టీ సోషల్ మీడియా వింగ్ పాత వీడియోలను పోస్ట్ చేస్తూ ట్రోలింగ్ చేస్తోంది. దీనిపై పవన్‌కు మద్దతుగా జనసేన, బీజేపీ వింగ్స్ కౌంటర్ ఇస్తున్నాయి. ఇంతవరకు బాగానే ఉన్నా.. ఇప్పుడు ఉదయనిధి అనుచరులు ఈ వివాదంలోకి మెగాస్టార్ చిరంజీవిని లాగుతున్నారు. మీ సోదరుడిని ఎమోషన్స్‌ను కంట్రోల్ చేసుకోమని చెప్పండి అంటూ చిరును ట్యాగ్ చేస్తూ సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెడుతున్నారు. ఈ పోస్టులకు సీఎం స్టాలిన్‌తో చిరంజీవి దిగిన ఫొటోలను జోడిస్తున్నారు. మరోవైపు జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై తమిళనాడులోని మదురైలో కేసు నమోదైన విషయం తెలిసిందే. మతాలను రెచ్చగొట్టేలా పవన్ వ్యాఖ్యానించారంటూ మదురై న్యాయవాది ఒకరు తాజాగా కేసు పెట్టారు.

## రేవంత్ ను టార్గెట్ చేస్తూ.. కేటీఆర్ భారీ ట్వీట్



హైదరాబాద్ : రేవంత్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మరోసారి తీవ్ర విమర్శలు గుప్పించారు. రైతు రుణమాఫీని ఎగ్గొట్టిన ప్రభుత్వం... మూసీలో మురికి రాజకీయాలు చేస్తోందని విమర్శించారు. రైతు రుణమాఫీ పేరుతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ... రైతులను మోసం చేస్తోందని అన్నారు. ఈ మేరకు ఆయన ఎక్స్ వేదికగా విమర్శలు ఎక్కుపెట్టారు. "మూసీ వెనక దాక్కున్న ముసుగు దొంగ ఎవరు? రైతు రుణమాఫీ ఎగ్గొట్టి, మూసీలో మురికి రాజకీయాలు చేస్తున్న మురికి దొంగ ఎవరు? రైతు బంధు ఎగ్గొట్టి, మూసీ పేదల ఉసురు పోసుకుంటున్న దుర్మార్గుడు ఎవరు? మహిళలకు వంద రోజుల్లోనే నెలకు 2,500 ఇస్తా అని చెప్పి తప్పించుకు తిరుగుతున్న మోసగాడు ఎవరు? అవ్వ, తాతలకు నెలకు 4,000 ఇస్తా అని చెప్పి ఎగ్గొట్టిన నయవంచకుడు ఎవరు? ఆడబిడ్డల పెళ్లిళ్లకు తులం బంగారం ఇస్తా అని మాట తప్పిన దగావీరుడు ఎవరు? మూసీ బ్యూటిఫికేషన్ పేరిట రూ. 1,500,000,000 కోట్ల లూటిఫికేషన్ కి తెరతీసిన ఘనుడు ఎవరు? బతుకమ్మ అంటే గిట్టదా.. పట్టదా ఈ ముఖ్యమంత్రికి? ఆడబిడ్డల వేడుకకు ఏర్పాట్లు చేయడానికి మనసురావట్లేదా? పండుగపూట కూడా పల్లెలను పరిశుభ్రంగా వుంచలేరా? చెత్తా చెదారం మధ్య మురికి కంపులో మన అక్కా చెల్లెళ్లు బతుకమ్మ ఆడుకోవాల్నా? బ్లీచింగ్ పౌడర్ కొనడానికి.. చెరువు కట్టమీద లైట్లు పెట్టడానికి పైసల్లేని పరిస్థితులు దాపురించాయి పంచాయతీల్లో! రాష్ట్ర పండుగను నిర్వహించుకునేందుకు నిధుల్లేని దౌర్భాగ్యం ఎందుకొచ్చింది? తెలంగాణ అస్తిత్వ సంబురంపై ఎందుకింత నిర్లక్ష్యం? ప్రకృతిని పూజించే విశిష్ట పండుగను.. స్వచ్ఛమైన పరిసరాల్లో జరుపుకునే భాగ్యం కూడా లేదా మహిళలకు? బతుకమ్మ చీరలను రద్దు చేసారు. ఇప్పుడు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా చేసుకోవాల్సిన అవసరం లేదని చెబుతున్నారా?" అని కేటీఆర్ ప్రశ్నించారు.

## తిరుమలలో రూ.13.40 కోట్లతో వకుళమాత వంటశాల... ప్రారంభించిన సీఎం చంద్రబాబు

మొదటి పేజి తరువాయి




అనంతరం ఆయన మాట్లాడుతూ, వకుళమాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించడం ఆనందంగా ఉందని తెలిపారు. రోజుకు 1.25 లక్షల మందికి అన్నప్రసాదాన్ని ఈ వంటశాల ద్వారా అందించవచ్చని వెల్లడించారు. 18 వేల మందికి అరగంటలో ఒక రకం వంటకాన్ని ఈ కిచెన్ ద్వారా అందించవచ్చని తెలిపారు. తరిగొండ వెంగమాంబ, అక్షయ, వకుళమాత వంటశాలలతో రోజుకు 3 లక్షల మందికి అన్నప్రసాదం అందించవచ్చని... శ్రీవారి దర్శనానికి వచ్చే భక్తులకు మెరుగైన సేవల ఒదించేలా ఆధునిక కిచెన్ లు ఏర్పాటు చేశామని చంద్రబాబు చెప్పారు. "ఎన్టీఆర్ హయాంలో అన్నదానం ప్రారంభమైంది... ఏ ప్రాంతంలో లేని విధంగా ఒక దేవుడి సన్నిధిలో అన్నదానం జరుగుతోంది. నాడు రెండు, మూడు వేల మందితో ప్రారంభమై నేడు 3 లక్షల మందికి అన్నదానం జరుగుతోంది. అన్నదానం, ప్రాణదానం కార్యక్రమాలను మరింత క్రమబద్ధీకరణ చేస్తాం. క్యూ లైన్ల నిర్వహణను కూడా రిగా చేపట్టాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చాం. పరిశుభ్రత, ప్రసాదం నాణ్యత, మేనేజ్ మెంట్ లో కూడా మార్పు వచ్చింది. దీంతో భక్తులు హర్షిస్తున్నారు" అని సీఎం అన్నారు.

భక్తుల అభిప్రాయాలకు అనుగుణంగా సేవలు

టీటీడీలో ప్రక్షాళన ప్రారంభించాం... రాబోయే రోజుల్లో భక్తుల నుండి అభిప్రాయం తీసుకుంటాం. ఇక్కడ అటవీపరంగా జీవ వైవిధ్యానికి చర్యలు తీసుకోవడంతో పాటు ప్రశాంత వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటాం. తిరుమల ఎప్పుడూ భక్తులకు దివ్య క్షేత్రంగా ఉంటుంది. భక్తుల మనోభావాలకు, సాంప్రదాయాలకు అనుగుణంగా తిరుమలలో ప్రసాదం ఉంటుంది. శ్రీవారి సేవకులకు కూడా కెపాసిటీ బిల్డింగ్ చేస్తాం. తిరుమలలో మళ్లీ పూర్వవైభవం తీసుకొస్తాం. దివ్యక్షేత్రం పవిత్రతకు భంగం కలగకుండా అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని ప్రభుత్వం నుండి టీటీడీ అధికారులకు స్పష్టమైన ఆదేశాలు ఇచ్చాం. లడ్డు ప్రసాదంతో పాటు, అన్నప్రసాదం, ఇతర ప్రసాదాల్లో రాబోయే రోజుల్లో పరీక్షలు ఉంటాయి. నేను నిద్ర లేచిన సమయంలోనైనా, నాకు కష్టం వచ్చిన ప్రతిసారి వెంకటేశ్వర స్వామిని తలచుకుంటాను. తిరుమల కొండపై పని చేసేవారు, కొండకు వచ్చేవారు పవిత్రంగా ఉండాలి. ప్రపంచంలో ఉండే హిందువుల మనోభావాలకు ఈ తిరుమల కేంద్ర బిందువు... ఆ ఎకో సిస్టం కాపాడతాం.

ఆ విషయంలో రాజీ పడేది లేదు

శ్రీవారి ప్రసాదాల నాణ్యతలో రాజీపడం. గతంలో ప్రసాదం బాగోలేదని చాలాసార్లు భక్తులు ఆందోళన చేస్తే నాటి పాలకులు పట్టించుకోలేదు. ముడిసరుకుల నుండి, ప్రసాదం బయటకు వచ్చేవరకు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నాం. వెంకటేశ్వరస్వామి లడ్డు ప్రపంచంలో ఎవరూ ఎక్కడా తయారు చేయలేకపోయారు... దీనికి పేటెంట్ కూడా ఉంది. పవిత్రమైన శ్రీవారి లడ్డు, జిలేబీ, మైసూర్ పాక్, వడకు ప్రత్యేకత ఉంది... అని చంద్రబాబు వివరించారు.

## మనకి ఆ బాధ్యత లేదా..? : సీఎం రేవంత్ సూటి ప్రశ్న

మొదటి పేజి తరువాయి



సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. అందుకే వాళ్లని ఎలా ఆదుకోవాలో ప్రతిపక్షాలు కూడా చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, కేంద్ర మాజీ మంత్రి జీ వెంకటస్వామి జయంతి సందర్భంగా రవీంద్రభారతిలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సీఎం రేవంత్ రెడ్డి ఈ వ్యాఖ్యలు చేశారు. చెరువులు, కుంటలు, నాలాలు కబ్జాలకు గురవుతున్నాయని, ఇక మూసీ కూడా పూర్తిగా కబ్జా అయిపోతే ఆ తరువాతి కాలంలో అనంతగిరి నుంచి వచ్చే వరద నీటిని హైదరాబాద్ ఎలా భరించగలుగుతుందని సీఎం రేవంత్ రెడ్డి ప్రశ్నించారు.? "ఈ రోజున హైదరాబద్ నగరంలో 1200, 1400 ఫీట్ బోర్ వేయకుండా ఎక్కడా నీళ్లు రావడం లేదు. హైదరాబాద్ నగరం మొత్తం కాంక్రీట్ జంగిల్ అయిపోయింది. గ్రౌండ్ వాటర్ పడిపోయింది. హైదరాబాద్ మురికితో మూసీ నిండిపోయి ఆ విషవాయువులు నల్గొండ ప్రజలకు విషంగా మారుతోంది. నల్గొండని ఆదుకోవాల్సిన బాధ్యత కూడా మనదే కదా. మా ప్రభుత్వానికి ఎవరిమీదా కోపం కానీ, పట్టింపులు కానీ లేవని, కేవలం ప్రజలకు మేలు చేయాలనే ఆలోచన తప్ప వేరే ఆలోచనే లేదు" అని సీఎం పేర్కొన్నారు. అనంతరం ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు ప్రత్యేక విజ్ఞప్తి చేశారు. హైదరాబాద్ ఇంచార్జి మినిస్టర్ పొన్నం ప్రభాకర్‌తో కలిసి ముఖ్యమైన నాయకులందరినీ పిలిచి మూసీ నిర్వాసితులకు ఎలా న్యాయం చేయాలో చర్చించాలని కోరారు. అలాగే ప్రతిపక్షాలిచ్చే సూచలని ప్రభుత్వం స్వీకరిస్తుందని, ఉద్యోగాల కోసం వలసలు వచ్చి పేదరికంతో మూసీ మురికి కూపాల్లో బతుకుతున్న వారి జీవితాల్లో మార్పు తీసుకురావడానికి, మెరుగైన వసతి కల్పించడానికి అవసరమైన ప్రణాళికలను తయారు చేస్తే.. వాటిని తమ ప్రభుత్వం అమలు చేస్తుందని హామీ ఇచ్చారు. కాకా వెంకటస్వామి స్ఫూర్తితో పేదలకు జీవితాల్లో వెలుగులు తీసుకొద్దామని పిలుపునిచ్చారు. అవసరమైతే రేస్ కోర్సుని బయటకు తరలిద్దామని, అప్పుడు 150 ఎకరాల స్థలంలో పేదలకు పక్కా ఇళ్లు కట్టించొచ్చని, లేకపోతే అంబర్ పేటలో పోలీస్ అకాడెమిని సిటీ బయటకు తరలిస్తే 200 ఎకరాలు స్థలం ఉంటుందని, ఇదంతా ప్రభుత్వ భూమి కాబట్టి అందులో అయినా మూసీ నిర్వాసితులకు ఇళ్లు కట్టించొచ్చని రేవంత్ రెడ్డి అన్నారు. దీనిపై ప్రతిపక్షాలు సూచనలు చేయాలని, ప్రభుత్వం కమిటీ వేస్తుందని, అవసరమైతే ఆ కమిటీలో కేటీఆర్, ఈటల రాజేందర్‌ని కూడా సభ్యులుగా పెడతామని అన్నారు. ప్రతిపక్షాలతో కలిసి పనిచేయడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉందని, బీజేపీ, బీఆర్ఎస్, కాంగ్రెస్.. అందరూ కలిసి పేదలకోసం ఏం చేయాలో ఆలోచన చేద్దామని సీఎం రేవంత్ పిలుపుపిచ్చారు.

## ఇది నా విజయమో, వైసీపీ విజయమో అనుకోవడంలేదు

మొదటి పేజి తరువాయి

వైసీపీ రాజ్యసభ సభ్యుడు, టీటీడీ మాజీ చైర్మన్ వైవీ సుబ్బారెడ్డి స్పందించారు. ఓ మీడియా చానల్ తో మాట్లాడుతూ, ఇవాళ సుప్రీంకోర్టు తీర్పును తన విజయమో, వైసీపీ విజయమో అనుకోవడంలేదని స్పష్టం చేశారు. ఇది కోట్లాది మంది భక్తులకు సంబంధించిన విషయం అని పేర్కొన్నారు. స్వతంత్ర సిట్ దర్యాప్తులో వాస్తవాలేంటో తెలుస్తాయని అన్నారు. లడ్డూ కల్తీ జరిగిందని తమపైనా, తమ పార్టీ అధ్యక్షుడు జగన్ పైనా నిందలు మోపారని కూటమి నేతలపై మండిపడ్డారు. గత ప్రభుత్వ హయాంలో అవకతవకలు జరిగాయని ఆరోపణలు చేస్తున్నారని, సుప్రీం కోర్టు ఆధ్వర్యంలో జరిగే దర్యాప్తులో వెంకటేశ్వరుడి ఆశీస్సులతో న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్టు వైవీ సుబ్బారెడ్డి పేర్కొన్నారు. స్వతంత్ర సిట్ ను వేస్తున్నామని సుప్రీంకోర్టు చెప్పిందని, అందులో కేంద్రం నుంచి ఇద్దరు, రాష్ట్రం నుంచి ఇద్దరు అధికారులు, ఫుడ్ సేఫ్టీ అథారిటీ నుంచి ఒక నిపుణుడు ఈ సిట్ లో సభ్యులుగా ఉంటారని వైవీ వివరించారు. ఇవాళ కోర్టులో జరిగిన ప్రొసీడింగ్స్ ను బట్టి చూస్తే... సిట్ నివేదికను మళ్లీ సుప్రీంకోర్టుకే సమర్పించాల్సి ఉంటుందని భావిస్తున్నట్టు తెలిపారు. అత్యు న్నత న్యాయస్థానం ద్వారా తప్పకుండా న్యాయం జరుగుతుందన్న నమ్మకం ఉందని తెలిపారు. ఎన్డీయే కూటమి చేస్తున్న ఆరోపణలు ఎంతో బాధ కలిగించాయని వెల్లడించారు. సుప్రీంకోర్టు పరిధిలో విచారణ జరుగుదతోంది కాబట్టి, ఈ విషయంపై ఇంతకంటే మాట్లాడలేనని స్పష్టం చేశారు. తాను టీటీడీ చైర్మన్ గా వ్య వ హరించిన సమయంలో కానీ, తన తర్వాత భూమన హయాంలో కానీ ఏఆర్ ఫుడ్స్ డెయిరీ నెయ్యి సరఫరా జరగలేదని వైవీ సుబ్బారెడ్డి వెల్లడించారు. కొత్త ప్రభుత్వం వచ్చాకే ఆ డెయిరీ నుంచి సరఫరా ప్రారంభమై ఉంటుందని తెలిపారు. ఎవరి హయాంలో టెండర్లు వేశారన్నది సిట్ దర్యాప్తులో తేలుతుందని అన్నారు.

## రేవంత్‌రెడ్డి చేసేది ఫోర్త్ సిటీ కాదు.. ఫోర్ బ్రదర్స్ సిటీ

మొదటి పేజి తరువాయి

నియోజకవర్గ పరిధిలోని కందుకూరు వద్ద నిర్వహించి రైతు ధర్నాలో పాల్గొని సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతు రుణమాఫీ విషయంలో కాంగ్రెస్ సర్కార్ పచ్చి అబద్ధాలు ప్రచారం చేస్తోందని మండిపడ్డారు. అర్హులైన రేతులందరికీ వెంటనే రూ.2 లక్షల రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. ఒక్కో ఎకరానికి రూ.15 వేల చొప్పున రైతు భరోసా ఇవ్వాలని అన్నారు. వడ్లకు బోనస్ ఇస్తానని చెప్పిన ప్రభుత్వం ఇప్పటి వరకు ఆ ఊసే ఎత్తడం లేదని ఆరోపించారు. కేవలం బోనస్ పేరుతో బోగస్ మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నారని ఫైర్ అయ్యారు. కాంగ్రెస్ వస్తే.. రూ.4 వేల పింఛన్ ఇస్తానని చెప్పిన ఈ ప్రభుత్వం ఆ విషయాన్ని విస్మరించిందని కేటీఆర్ ధ్వజమెత్తారు. 2015 నుంచి 2022 వరకు ఎంతో శ్రమించి ఫార్మా సిటీ కోసం రైతుల నుంచి 14 వేల ఎకరాల భూమి తమ ప్రభుత్వం సేకరించిందని అన్నారు. ఆ భూములు ఫార్మా సిటీ కి తప్పా.. ఫ్యూచర్ సిటీ కి వినయోగించడానికి వీలు లేదని అన్నారు. అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ నిరుపేదల భూములను గుంజుకోవడమే పనిగా పెట్టుకుందని ఆరోపించారు. ఫార్మా సిటీ కోసం సేకరించిన భూముల్లో ఫ్యూచర్ సిటీ ఎలా కడతారని ప్రశ్నించారు. ఏఐ సిటీ, ఫోర్త్ సిటీ, ఫ్యూచర్ సిటీ అంటూ దొంగ నాటకాలు ఆడుతున్నారని కామెంట్ చేశారు. రేవంత్‌రెడ్డి చేసేది ఫోర్త్ సిటీ కాదని.. ఫోర్ బ్రదర్స్ సిటీ అని ఎద్దేవా చేశారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో రైతులు, ప్రజలంతా ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని అన్నారు. రేవంత్‌రెడ్డి కి కమీషన్ల పిచ్చి తప్పాన .. ప్రజా సంక్షేమం పట్టదని అన్నారు. ప్రభుత్వంలో బాధ్యతాయుతమైపదవిలో ఉన్న మంత్రులు కూడా దిక్కుమాలిన మాటలు మట్లాడుతున్నారని కామెంట్ చేశారు. ఇక నుంచి ఇష్టం వచ్చినట్లుగా మాట్లాడితే ఏ మాత్రం సహించేది లేదని అన్నారు. ఇప్పటికే మంత్రిపై పరువు నష్టం దావా వేశానని, అవసరం అయితే సీఎం రేవంత్‌రెడ్డిపై కూడా పరువు నష్టం దావా వేస్తానని కేటీఆర్ వార్నింగ్ ఇచ్చారు.ద

## 'మెట్రో' ఉచిత పార్కింగ్ కల్పించాల్సిందే.. యువజన సంఘాల డిమాండ్



హైదరాబాద్ : హైదరాబాద్ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యాన్ని కొనసాగించాలని ఎండీకి యువజన సంఘాలు డిమాండ్ చేశాయి. మెట్రో పార్కింగ్ చార్జీలు వసూళ్లు చేయడం తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏఐవైఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కల్లూరు ధర్మేంద్ర, పీవైఎల్ రాష్ట్ర నేత బి.కృష్ణ, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేష్‌లు డిమాండ్ చేశారు. అక్టోబర్ 6వ తేదీ నుంచి ఎల్అండ్‌టి సంస్థ పార్కింగ్ స్థలంలో సౌకర్యాలు కల్పించకుండా పేయిడ్ చార్జీలు వసూళ్లకు వ్యతిరేకంగా యువజన సంఘాలు, మెట్రో ప్రయాణికులు సంయుక్తంగా నాగోల్ మెట్రోస్టేషన్ వద్ద నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మెట్రో ప్రయాణికులకు ఉచిత పార్కింగ్ సౌకర్యం కల్పించాల్సిన బాధ్యత ఎల్అండ్‌టీ సంస్థదే అని వారు డిమాండ్ చేశారు. ప్రభుత్వ భూములను ఉచితంగా తీసుకుని, వాటిలో ఎటువంటి కనీస వసతులు కల్పించకుండా, ప్రయాణికులు వాహనాలు నిలిపితే పార్కింగ్ చార్జీల పేరుతో దండుకోవడం సరికాదన్నారు. ప్రయాణికుడు అప్పటికే వందల రూపాయలు చార్జీలు మెట్రో ట్రైన్ కి చెల్లిస్తున్నారని, మళ్లీ పార్కింగ్ పేరుతో వసూలు చేయడం, అది కూడా రవాణా చార్జీలతో సమానంగా, అధిక మొత్తంలో వసూలు చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే నాగోల్, మియాపూర్, మిగతా అన్ని స్టేషన్లలో ఉచిత పార్కింగ్ కల్పించాలని వారు డిమాండ్ చేశారు. చిన్నపాటి వర్షానికే నాగోల్ మెట్రో పార్కింగ్ స్థలంలో చిత్తడిగా మారిందని, అదేవిధంగా ప్రయాణికుల వాహనాలకు ఎటువంటి రక్షణ లేదని వారు విమర్శించారు. దీనిపై సంస్థ సానుకూల నిర్ణయం తీసుకోకపోతే యువజన సంఘాలు ఉద్యమం ఉధృతం చేస్తామన్నారు. ఎల్అండ్‌టీ సంస్థ పరిధిలోగల అనుబంధ సంస్థ అయిన ట్రాన్సిట్ ఓరియెంటెడ్ డెవలప్మెంట్ ద్వారా మెట్రో రైల్ సౌకర్యాల నిర్వహణకు సంబంధించిన బాధ్యతలు చూస్తున్నదని వారు అన్నారు. అయితే మెట్రో సంస్థ ఎల్అండ్‌టీ సంస్థకు 30 ఏళ్ల లీజు అగ్రిమెంట్ ఇచ్చిందని, నిబంధనలకు లోబడే నిర్వహణ విషయంలో ఎల్అండ్‌టీ వ్యవహరించాలన్నారు. కానీ నిబంధనలకు విరుద్ధంగా పార్కింగ్ ఛార్జీలను వసూళ్లు చేస్తున్నదని వారు ఆరోపించారు.

## తిరుమలకు పూర్వవైభవం తేవాలి.. అధికారులతో సీఎం చంద్రబాబు సమీక్ష

అమరావతి : రెండవరోజు తిరుమల పర్యటనలో ఉన్న ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్ష నిర్వహించారు. పద్మావతి అతిథి గృహంలో జరిగిన ఈ సమావేశానికి మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డి, టీటీడీ ఈవో, అదనపు ఈవో సహా ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సమీక్షలో చంద్రబాబు అధికారులకు కీలక సూచనలు చేశారు. తిరుమల పవిత్రత, నమ్మకం కాపాడేలా ఇక్కడ ప్రతిఒక్కరూ పనిచేయాలని, కొండపై గోవింద నామస్మరణ తప్ప మరో మాట వినిపించకూడదని స్పష్టం చేశారు. ప్రశాతంతకు ఎక్కడా భంగం కలగకూడదని, ఏ విషయంలోనూ రాజీ పడొద్దని, తిరుమలకు పూర్వ వైభవం తేవాలని సూచించారు. భవిష్యత్ నీటి అవసరాలకు తగ్గట్లు నీటి లభ్యత ఉండేలా చూసుకోవాలని, ముందస్తు ప్రణాళిక చాలా అవసరమని అధికారులకు సలహా ఇచ్చారు. అలాగే అటవీ ప్రాంతాన్ని 72 నుంచి 80 శాతంపైగా పెంచాలని, అటవీ సంరక్షణతో పాటు అడవుల విస్తరణ కోసం వచ్చే 5 ఏళ్లకు ప్రణాళికతో పనిచేయాలని సీఎం అధికారులను ఆదేశించారు.

### ప్రతి భక్తుడి నుంచి ఫీడ్ బ్యాక్..

అంతేగాక బయోడైవర్సిటీ పరిరక్షణకు తీసుకుంటున్న చర్యలపై అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీటీడీ సేవలపై భక్తుల నుంచి స్పందన తీసుకునే విధానంపై అడిగి తెలుసుకున్న సీఎం.. వచ్చిన ప్రతి భక్తుడు తమ అనుభవాలపై అభిప్రాయాలు చెప్పే అవకాశం కల్పించాలని చెప్పారు. అలాగే భక్తుల సూచనలు, సలహాల ఆధారంగా సేవలపై టీటీడీ పనిచేయాలని, ఒక్క టీటీడీలోనే కాకుండా అన్ని దేవాలయాల్లో భక్తుల అభిప్రాయాలు తీసుకునే విధానం తీసుకురావాలని మంత్రి ఆనం రాంనారాయణ రెడ్డికి ముఖ్యమంత్రి సూచించారు. ఇక లడ్డూ ప్రసాదం, అన్న ప్రసాదం నాణ్యత పెరిగినట్లు భక్తులు చెపుతున్నారని, ఇది ఎల్లప్పుడూ, పూర్తిగా కొనసాగడమే కాకుండా.. మరింత మెరుగుపడాలని తెలిపారు. ప్రసాదాల తయారీలో వాడే పదార్థాల నాణ్యత బాగుండేలా చూడాలని, అత్యుత్తమ పదార్థాలు మాత్రమే వాడాలని చెప్పారు.

తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలి..

ఇక తిరుమలలో వీఐపీ సంస్కృతి తగ్గాలని, ప్రముఖులు వచ్చినప్పుడు హడావుడి కనిపించకుండా.. సింపుల్ గా ఉండాలని అన్నారు. అలాగే టీటీడీ సిబ్బంది భక్తుల పట్ల గౌరవంగా వ్యవహరించాలని, దేశ విదేశాలనుంచి వచ్చేవారిని గౌరవించుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని చెప్పారు. అంతేగాక దురుసు ప్రవర్తన అనేది ఎక్కడా ఉండకూడదవంత్ని, భక్తులు సంతృప్తితో, అనుభూతితో కొండ నుంచి తిరిగి వెళ్లా తిరుమల పేరు తలిస్తే.. ఏడుకొండల వాడి వైభవం, ఆధ్యాత్మిక మాత్రమే లని,చర్చకు రావాలని అన్నారు. స్విమ్స్ సేవలు కూడా మెరుగుపరచాలని, ఇదొక ప్రత్యేకమైన క్షేత్రం. తిరుమల పవిత్రత కాపాడడం, ఆధ్యాత్మిక విషయంలో ప్రతి ఒక్కరు బాధ్యతగా వ్యవహరించాలని ముఖ్యమంత్రి సూచించారు. ఇక ప్రముఖ ఆధ్యాత్మిక సంస్థల సహకారంతో శ్రీవారి సేవ (స్వచ్ఛంద సేవను)మరింత బలోపేతం చేయాలని, తద్వారా భక్తులకు సేవకుల ద్వారా చక్కటి సేవలు అందించాలని చంద్రబాబు అధికారులతో అన్నారు.

## ఆలయాల్లో వెల్లివిరుస్తున్న నవరాత్రి శోభ దేవి సాక్షాత్కారం.. భక్తజన పరవశం



రెంటచింతల(శుభోదయం న్యూస్): దసరా మహోత్సవాన్ని పురస్కరించుకుని జరుగుతున్న శరన్నవరాత్రుల సందడితో మండలంలోని పలు ఆలయాలు నవరాత్రి శోభతో కళకళలాడుతున్నాయి. శక్తి ఆరాధనకు ప్రాధాన్యతగా జగన్మాత నవ అవతారాలను అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించే పర్వదినాలైన శరన్నవరాత్రుల్లో ఆయా ఆలయాలు, ప్రత్యేక మండపాలలో కొలువైన దుర్గాదేవి విగ్రహాలకు భక్తులు దేవి స్తోత్రపారాయణాలు, దేవి ఆరాధనలు ,కుంకుమ పూజలు,విశేషార్చనలు నిర్వహిస్తుండంతో ఆధ్యాత్మిక సందడి నెలకొంది. నవదుర్గ అలంకరణలతో అమ్మవారు దర్శనమిస్తుండడంతో భక్తజనం పరవశం చెందుతోంది. నవరాత్రుల్లో భాగంగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో మహిళలు సాయంత్రం బతుకమ్మలతో ఆటపాటల సందడి, ఆధ్యాత్మిక పోటీల నిర్వహణతో ఆధ్యాత్మిక సంబరం జరుగుతోంది. నవరాత్రుల్లో మూడో రోజు ఆయా ఆలయాల్లోని మూల విగ్రహాలను, ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించారు. పలు ఆలయాల్లో ఉత్సవ శోభ మిన్నంటింది. సాయంత్రం వేళల్లో అమ్మవారి అలంకరణ విశేషంగా ఆకట్టుకున్నాయి. జంక్షన్లోని దుర్గ గుడిలో అమ్మవారు అన్నపూర్ణాదేవిగా దర్శనమిచ్చారు. ఆమెను కొలిస్తే ఆకలి బాధలు ఉండవని భక్తుల విశ్వాసం. అమ్మ కారుణ్యాన్ని, ఆకలి విలువను, ఆహార ప్రాధాన్యత వంటి మూడింటి గొప్పతనాన్ని తెలుసుకున్నవారికి ఎప్పుడూ అన్నానికి లోటుండదని ఆ జగన్మాత తత్వం వెల్లడిస్తోంది. అంతేగాక ఇంటిల్లిపాది ఆకలి తీరుస్తూ, ఇంటికి వచ్చే అతిధులకు వండి వడ్డించి ఓర్పుతో, నేర్పుతో జీవితాన్ని నెట్టుకొచ్చే స్త్రీమూర్తులందరూ అన్నపూర్ణాదేవి ప్రతిరూపాలేనని, ఆ పరమేశ్వరి అంశ కలిగిన వారేనని బోధిస్తోంది. సాయంత్రం వేళ అమ్మవారిని భక్తులు పల్లకిలో ఊరేగించారు. కాగా కన్యకా పరమేశ్వరి ఆలయంలో అమ్మవారు గాయత్రీ దేవి అలంకారంలో భక్తులకు దర్శనమిచ్చారు. వేదాలకు అధి దేవత అయిన గాయత్రి మాత ఆరాధనతో సమస్త విద్యలు ఒంటపడతాయనేది భక్తుల నమ్మకం. సకల మంత్రాలకు మూలమైన వేదమాతగా ప్రసిద్ధి పొందిన గాయత్రి దేవి పసుపు, కనకాంబరం, నారింజ రంగు మిళిత చీర అలంకరణలతో ప్రకాశింపగా భక్తులు తన్మయం చెందారు. గాయత్రీ దేవిగా మహామంత్ర స్వరూపిణి సమస్త జనాన్ని ఆశీర్వదించింది. మహిళలు లలితా సహస్రనామ పారాయణాలు పఠిస్తూ సామూహిక కుంకుమార్చనలో పాల్గొన్నారు.

## ఏపీలో కేజీబీవీల్లో 729 పోస్టుల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ..

### ఈ నెల 7వ తేదీ నుంచి 15వ తేదీ లోపు దరఖాస్తుల స్వీకరణ



చిలకలూరిపేట, (శుభోదయం న్యూస్): ఏపీలో సమగ్ర శిక్షా సొసైటీ ఆధ్వర్యంలోని కస్తూర్బాగాంధీ బాలిక విద్యాలయాల్లో ఖాళీగా ఉన్న 729 బోధనేతర పోస్టులను పొరుగుసేవల ద్వారా భర్తీ చేసేందుకుదరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ఎస్పీడీ శ్రీనివాసరావు తెలిపారు. అర్హులైనవారు ఈనెల 7 నుంచి 15లోపు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఆసక్తిగలఅభ్యర్థులు దరఖాస్తులను మండల విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయాలని పేర్కొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా టైప్-3 కేజీబీవీల్లో 547, టైప్-4లో 182పోస్టులును భర్తీ చేయనున్నారు.

## సుప్రీంకోర్టు మీదా నమ్మకం, గౌరవం లేని వ్యక్తి జగన్ రెడ్డి: ప్రత్తిపాటి..

### సాతులూరులో అభివృద్ధి పనులకు ఎంపీ లావు, ఎమ్మెల్యే ప్రత్తిపాటి శంకుస్థాపన ప్రారంభోత్సవం



చిలకలూరిపేట, (శుభోదయం న్యూస్): దేవుడి మీదే కాదు దేశ సర్వోన్నత న్యాయస్థానం సుప్రీంకోర్టుపై కూడా నమ్మకం, గౌరవం లేని రీతిలో జగన్ ప్రవర్తిస్తున్న తీరు విచిత్రం ఉందని తప్పుబట్టారు మాజీమంత్రి, తెలుగుదేశం పార్టీ చిలకలూరిపేట ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు. తిరుమల లడ్డూ వివాదంలో సుప్రీం కోర్టు స్వతం త్ర దర్యాప్తునకు ఆదేశించి... ఏర్పాటు చేస్తామన్న ప్రత్యేక సిట్‌పైనా జగన్ రెడ్డి, అతడి బ్లూ మీడి యా, సోషల్ మీడియాలో చేస్తున్న దుష్ప్రచారాలే అందుకు కారణం అన్నారు. సిట్టూ లేదు బిట్టూ లేదంటున్న జగన్ అతడి గ్యాంగ్ విపరీత ధోరణలు చూస్తే లడ్డూ వివాదంపై దర్యాప్తు కూడా తమకే అప్పగిస్తే తప్ప వాళ్లెవ రూ శాంతించేలా లేరంటూ ఎద్దేవా చేశారు. నాదెండ్ల మండలం సాతులూరులో శనివారం ఎంపీ లావు శ్రీకృష్ణదేవరాయలతో కలసి ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు రూ.కోటి విలువైన పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన, ప్రారంభోత్సవాలు చేశారు. బీసీ కాలనీ, ఎస్సీ కాలనీ, శివాలయం బజార్, మెయిన్ రోడ్, ఓసీ



కాలనీలో సీసీ రహదారులు, మురుగుకాల్వలు, కల్వర్టల నిర్మాణ పనులకు శంకుస్థాపన, ప్రారంభోత్సవం చేశారు. అభివృద్ధి పనులకు సంబంధించిన శిలాఫలకాలను ఆవిష్కరించారు. స్థానిక సమస్యలు అడిగి తెలుసుకున్నారు. వెంటనే సమస్యలు పరిష్కరించాలని వారిద్దరూ అధికారులకు సూచించారు. అనంతరం మీడియాతో మాట్లాడిన ఆయన తిరుమల లడ్డూకి వాడే నెయ్యిలో చేసిన అవినీతి అడ్డంగా దొరికిన దొంగలు జగన్ ముఠా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ వివాదంలో ఇప్పటికే జగన్ అన్ని హద్దులు దాటేశారని, చివరకు భారతదేశాన్నే ప్రశ్నించే దుస్సాహసం చేశారన్నారు. రాష్ట్రం, దేశం, న్యాయవ్యవస్థ ఇలా వేటిపైనా నమ్మకం లేని వ్యక్తి అసలు ఇక్కడ ఎందుకు ఉంటున్నారో అర్థం కావడం లేదన్నా రు. తిరుమలకు వెళ్తానని చెప్పి డిక్లరేషన్‌పై సంతకం చేయాలని ఆగిపోయిన వ్యక్తి ఇంకా ఏ మొహం పెట్టుకుని తిరుమల వివాదంలో తనను తాను సమర్థించుకునే ప్రయత్నం చేస్తున్నారని ప్రశ్నించారు.

## తహసీల్దార్ కార్యాలయం ఆర్డీవో ఆకస్మిక తనిఖీ



రెంటచింతల(శుభోదయం న్యూస్) : రెవెన్యూ పరిధిలో ఉన్న ప్రతి రికార్డును పటిష్ఠంగా భద్ర పరచాలని గురజాల ఆర్డీవో మురళీకృష్ణ స్థానిక తహసిల్దార్ కార్యాలయ రెవెన్యూ సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన రెంటచింతల తహసీల్దార్ కార్యాలయాన్ని ఆకస్మికంగా సందర్శించి సిబ్బందితో సమావేశమై విధి నిర్వహణలో తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని కంప్యూటర్లో భూముల వివరాలను,పలు రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి రికార్డు రూము భద్రత గురించి పలు సూచనలు చేశారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండి ఫిర్యాదులను సకాలంలో పరిష్కరించేలా సత్వర చర్యలు తీసుకోవాలన్నారు. రికార్డు రూము భద్రతపై తహసీల్దార్ కరుణకుమార్ ను అడిగి తెలుసుకున్నారు. రాత్రి సమయంలో విధులు నిర్వర్తించేవారు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. సమావేశంలో ఆర్ ఐ పల్లా రామకృష్ణ, వీఆర్వోలు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కీ శుభాకాంక్షలు తెలిపిన బోడి సురేష్



లింగసముద్రం, ( శుభోదయం న్యూస్ ): ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ కి విజయవాడ క్యాంప్ ఆఫీసులో లింగసముద్రం తెలుగుదేశం పార్టీ మండల తెలుగు యువత ప్రధాన కార్యదర్శి బోడి సురేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు చిట్టి బోయిన సుధాకర్ యాదవ్ కలిసి తన క్యాంప్ ఆఫీసులో పుష్ప గుచ్చాలు ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.

## వ్యాపారవేత్తలు గ్రామాల్లో ఫ్యాక్టరీల ఏర్పాటుకు ముందుకు రావాలి

- ఊచగుంటపాలెంలో మారుతి ఆగ్రో ప్రొడక్ట్స్ మిల్ ప్రారంభం
- నాగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా విశేష సేవలు అందించారు
- భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలి



దగదర్తి(శుభోదయంన్యూస్):గ్రామీణప్రాంతాలలో వ్యవసాయ ఆధారితపరిశ్రమలు నెలకొల్పేందుకువ్యాపారవేత్తలు ముందుకురావాలని నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డిఅన్నారు. దగదర్తి మండలంలోని ఊచగుంటపాలెంలో బీజేపీజిల్లా ఉపాధ్యక్షులు పులిచర్లవెంకట నారాయణరెడ్డికుమారులు పృథ్వీ తదితరులు ఏర్పాటుచేసిన మారుతిఆగ్రోప్రోడక్ట్స్ మిల్ ను ఆయనశనివారం ప్రారంభించారు. ప్లాంట్ వద్దకుచేరుకున్న ఆయనకు వేమిరెడ్డినారాయణరెడ్డి, ఇతర ముఖ్యనాయకులు ఘనస్వాగతం పలికారు. అనంతరంజ్యోతి ప్రజ్వలన చేశారు. ప్లాంట్ అంతా కలియ దిరిగిన ఎంపీ.. ప్లాంట్



విశేషాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు వేదికపై ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి మాట్లాడుతూ గ్రామీణప్రాంతాల్లో వ్యాపారవేత్తలుఫ్యాక్టరీలు ఏర్పాటుచేసి స్థానికులకుఉపాధి కల్పించాలనిఅన్నారు. గతంలో వింజమూరు జడ్పీటీసీగా నారాయణరెడ్డి ప్రజలకువిశేష సేవలుఅందించారన్నారు. ఆయన తనతమ్ముడు నాగిరెడ్డిచనిపోతే, పులిచర్లనాగిరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఏర్పాటుచేసి ఉదయగిరిమెట్ట ప్రాంతంలో ప్రజలకుసేవా కార్యక్రమాలునిర్వహించి మంచి పేరుతెచ్చుకున్నారని ప్రశంసించారు. గ్రామీణ ప్రాంతాలలో బ్లడ్ క్యాంపులు మరియు ఉచితవైద్యశిబిరాలు ఏర్పాటు చేసి 5 వేలమందికి హెపటైటిస్ - బి వ్యాక్సిన్‌ను అందించడంతోపాటుదాదాపు 2400 మందికి కంటిఆపరేషన్లు చేయించారన్నారు. బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులుగా వివిధహోదాల్లో ఉత్తమసేవలుఅందిస్తూ, స్వయం కృషితోఎదిగి సామాజికసేవ మరియురాజకీయరంగాలలో రాణిస్తున్న పులిచర్ల నారాయణరెడ్డి గ్రామీణ యువతకు మార్గదర్శకులని ఎంపి అభినందించారు. అలాగేయువత వ్యాపారంవిషయంలో అన్ని విధాలాఆలోచించాలని సూచించారు. ఇటీవల వరదల నేపథ్యంలో సీఎంఆర్ఎఫ్‌కు 1 కోటి విరాళం అందించామని, వేలాదిమందిస్పందించి విరాళాలు అందించారన్నారు. దాదాపు 600 కోట్లు సీఎంఆర్ఎఫ్‌కు చేరడం చాలా గొప్ప విషయమన్నారు. మిల్ ఏర్పాటు చేసిన నారాయణరెడ్డికి, వారి కుటుంబ సభ్యులను ఆయన ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరింత ఎత్తుకు ఎదగాలని ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి ఆకాంక్షించారు.

## ఆర్ ఎస్ ఆర్ కళాశాలలో ర్యాగింగ్ పై ప్రత్యేక తరగతులు



బిట్రగుంట, (శుభోదయం న్యూస్ ): బోగోలుమండలం కడనూతల రామిరెడ్డిసుబ్బరామిరెడ్డి ఇంజనీరింగ్ కళాశాలలో శనివారం సాయంత్రం ర్యాగింగ్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. తరగతులకు బిట్రగుంటఎస్ఐ భోజ్యానాయక్ ముఖ్యఅతిథిగావిచ్చేసి బీటెక్ విద్యార్థిని,విద్యార్థులకుర్యాగింగ్ పై అవగాహన కల్పించారు. ఈసంధర్భంగా ఆయనమాట్లాడుతూ ఈవ్ టీజింగ్, ర్యాగింగ్, మిస్ బిహేవియర్ చేసినట్లయితే ఇండియన్ పీనల్ కోడ్ ప్రకారం శిక్షాఅర్హులు అవుతారని, కావున తోటివిద్యార్థిని,విద్యార్థులతో స్నేహపూర్వకంగా ఉండాలే తప్ప అనుచితంగావ్యవహరించకూడదన్నారు. చట్టాన్నిఅతిక్రమిస్తే నగదు జరిమానాతోపాటు జైలుశిక్షకూడా అనుభవించవలసివస్తుందన్నారు. పైకార్యక్రమంలోకళాశాల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ ఆర్ వి రమణారెడ్డి, హెచ్ అండ్ ఎస్ హెచ్ ఓ డి డాక్టర్ కే లక్ష్మి, ఎన్ఎస్ఎస్ సమన్వయకర్త కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర మారి టైం బోర్డు చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్య!

### ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేసిన మంత్రి డోలా శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు టిడిపి శ్రేణులు.



టంగుటూరు (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ మా రీ టైం బోర్డ్ చైర్మన్ గా దామచర్ల సత్య శనివారం బాధ్యతలు స్వీకరించడం జరిగింది. మంగళగిరిలోని మారి టైం బోర్డు కార్యాలయంలో ముందుగా ఆయన, కుటుంబ సభ్యులతో వేద పండితుల సమక్షంలో ప్రత్యేక పూజలు నిర్వహించడం జరిగింది.



తదనంతరం సంబంధిత అధికారులు ఆయన చేత సంతకాలు చేయించి, మారీ టైం బోర్డు చైర్మన్ గా సత్యకు బాధ్యతలు అప్పగించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ డోల శ్రీ బాల వీరాంజనేయ స్వామి మరియు రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, కొండపి నియోజకవర్గ, మండల, గ్రామ స్థాయి టిడిపి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

## మోదడుగు వెంకటేశ్వర్లు దంపతులను సన్మానిస్తున్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ కమిటీ సభ్యులు



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : ఆర్యవైశ్య ప్రముఖులు, టిడిపి నాయకులు, మోదడుగు వెంకటేశ్వర్లు (ఎల్ఐసి కందుకూరు) దంపతులు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో జరుగుతున్న దసరా నవరాత్రుల వేడుకలను పురస్కరించుకుని అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకులు మోదడుగు వెంకటేశ్వర్లు దంపతులకు వేద ఆశీర్వచనం, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ ఏల్చూరి బాలకొండలరావు మరియు కమిటీ సభ్యులు మోదడుగు దంపతులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా నవరాత్రులు సందర్భంగా వాసవి మాత ను దర్శించుకోవడం, పామూరులోని ఆర్యవైశ్య మిత్రులను కలుసుకోవడం ఆనందంగా ఉందన్నారు

## ఆకుపాటికి అభినందనల వెల్లువ



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షుడిగా ఎన్నికైన టిడిపి యువ నాయకులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ ను మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి అభినందించిన పామూరు మండలం ఇనిమెర్ల గ్రామ టిడిపి నాయకులు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్న వయసులోనే రాజకీయంగా ఎదిగి ఉన్నత స్థానానికి చేరుకున్న వెంకటేష్ భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించాలని వారు ఆకాంక్షించారు.

## అంగన్వాడీ చిన్నారులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ పంపిణీ



సింగరాయకొండ, (శుభోదయం న్యూస్): సింగరాయకొండ ప్రభుత్వ ఉపాధ్యాయులు బండి లక్ష్మీనారాయణ పుట్టినరోజు సందర్భంగా అమెరికాలో ఉంటున్న తన కుమారుడు బండి శివతేజ ఈరోజు పాత సింగరాయకొండ పంచాయతీ పరిధిలోని తాతయ్య గిరిజన కాలనీ అంగన్వాడీ చిన్నారులకు టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్, న్యూట్రిషన్ ఆహారం మరియు భోజనం పంపిణీ చేశారు.కార్యక్రమ నిర్వహకులు పంతగాని వెంకటేశ్వర్లు మరియు సింగరాయకొండ అప్డేట్స్ సభ్యులు మాట్లాడుతూ విద్యార్థులకు అందించే టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ వారికి విద్యను సరళమైన పద్ధతిలో నేర్చుకునేందుకు మరియు మానసిక ఎదుగుదలకు ఉపయోగపడుతుందని అదేవిధంగా బాల్య దశలో పాఠశాలకు ఆసక్తిగా వచ్చేందుకు ఆట వస్తువులు, న్యూట్రిషన్ ఫుడ్ సమకూర్చవలసిన



అవసరం ఎంతైనా ఉందన్నారు.గిరిజన కాలనీ చిన్నారులు వారి తల్లిదండ్రులు పనిచేసే చోటికి వెళ్ళుటకు ఆసక్తి చూపిస్తారని, తద్వారా మధ్యలోనే బడి మానివేసి చదువుకు దూరం అవుతున్నారని, అలా జరగకుండా ఉండేందుకు చిన్నారులకు విద్య పట్ల ఆసక్తి మరియు అవగాహన కలిగించే వస్తువులను దాతలు ముందుకు వచ్చి అందించాలని కోరారు.టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ మరియు ఆట వస్తువులను చూసి ఆనంద పడుతున్న చిన్నారుల అంగన్వాడీ సూపర్వైజర్ రిజ్వానా మాట్లాడుతూ బండి శివతేజ ముందుచూపుతో ఆలోచించి చిన్నారులకు ఇలాంటివి అందించటం చాలా గొప్ప విషయమని అన్నారు. కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది, పిల్లలు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## పీఎంకిసాన్ సమ్మాన్ పథకంపై కనుమల్ల గ్రామంలో గ్రామ సభ..!



సింగరాయకొండ, ( శుభోదయం న్యూస్): పీఎం కిసాన్ సమ్మాన్ నిధి పథకంలో 18 ఇన్ స్టాల్మెంట్ ని ప్రధానమంతి మోడీ గారు విడుదల చేసిన సందర్భంగా సింగరాయకొండ మండలం కనుమల్ల గ్రామం లో గ్రామ సభ నిర్వహించారు. కార్యక్రమానికి జిల్లా వ్యవసాయ అధికారి %ం%. శ్రీనివాసరావు ముఖ్య అతిధిగా మరియు సహాయ వ్యవసాయ సంచాలుకులు సింగరాయకొండ ఈ. నిర్మలకుమారి, మండల వ్యవసాయ అధికారి వి. సుధాకర్, మరియు గ్రామ వ్యవసాయ సహాయకులు వేణు, అరుణ్, నగేష్, మరియు రైతు సోదరులు పాల్గొన్నారు.జిల్లా వ్యవసాయఅధికారి శ్రీనివాసరావు మాట్లాడుతూ సింగరాయకొండ మండలానికి పీఎంకిసాన్ సమ్మాన్ నిధి క్రింద 18 %ష్ణ% ఇన్ స్టాల్ మెంట్ లో 3092 మంది రైతులకు 62 లక్షలు రైతుల బ్యాంకు అకౌంట్ కి జమ అవుతాయాని తెలియజేసినారు. పంట నమోదు చేయించుకున్న ప్రతి రైతు చేయించుకోవాలని రైతులకు తెలియజేసినారు.

## దళిత కుటుంబ పై దాడి చేసిన వారిపై ఎస్సీ ఎస్ టి అట్రాసిటీ కేసు నమోదు చేసి వెంటనే అరెస్ట్ చేయాలి



సింగరాయకొండ, (శుభోదయం న్యూస్): సింగరాయకొండ మండలం శానంపూడి గ్రామంలో దళితుల భూమి ఆక్రమణలో భాగంగా కోతల నాగేంద్రమ్మ తన అన్న మెడబలిమీ సుబ్బారావు పై కత్తులతో దాడి చేసినటువంటి వారిని వెంటనే ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని సిపిఎం ,కెవిపిఎస్ డిమాండ్ చేస్తా ఉంది. శనివారం కందుకూరు ప్రభుత్వ ఆసుపత్రిలో దాడిలో గాయాలు పాలైనటువంటి నాగేంద్రమ్మ కుటుంబాన్ని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు జాలా అంజయ్య కెవిపిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రఘురామ్ జిల్లా ఉపాధ్యక్షులు చీకటి శ్రీనివాసరావు వి మోజేష్ జేసురత్నం బ్రహ్మయ్య పరామర్శించి మాట్లాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శానంపూడి గ్రామంలో 530 2బి2లో 5ఎకరాల 24 సెంట్లు మామిడి తోట గ్రామానికి చెందిన కూతల నాగేంద్రమ్మ అనే వ్యక్తికి చెంది ఉంది. అయితే ఆ భూమి మొదట నుంచి వాళ్ళ కుటుంబం నుంచే ఈ భూమి సాగు చేసుకుంటూ వస్తున్నారు. శానంపూడి గ్రామానికి చెందిన నరాల చిన్న మాలకొండయ్య నరాల వెంకటేశ్వర్లు నరాల రమేష్ నరాల కోటయ్య నరాల మహేష్ నరాల అంకమ్మ నరాల రవణమ్మ అనే వ్యక్తులు ఆ భూమి తమ దేనంటూ ఈ దళిత కుటుంబాన్ని పొలంలోనికి రానివ్వకుండా శుక్రవారం నాడు కత్తులతో వచ్చి దాడి చేశారని, ప్రాణాలను అరి చేతులో పెట్టుకొని అక్కడ నుంచి పరుగులు తీస్తూ రోడ్డు మీదకు వచ్చి 108 వాహనంలో కందుకూరు ఆసుపత్రికి వెళ్లారనితెలిపారు. ఈ విషయంపై పోలీసు యంత్రాంగం ప్రభుత్వం సత్వరమే స్పందించి సమగ్ర విచారణ జరిపి దోషులను కఠినంగా శిక్షించి బాధితులకు రక్షణగా నిలబడాలని వారు కోరారు.

## బూచేపల్లి శివప్రసాద్ కి శుభాకాంక్షలు తెలిపిన జిల్లా యూత్ జాయింట్ సెక్రటరీ ముల్లంగి రవీంద్ర రెడ్డి.



కనిగిరి ఆర్సిచార్జ్, (శుభోదయం న్యూస్) : ప్రకాశం జిల్లా వైయస్సార్ పార్టీ జిల్లా అధ్యక్షుడిగా బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి ఎన్నికైనందుకు జిల్లా యూత్ జాయింట్ సెక్రెటరీ ముల్లంగి రవీందర్ రెడ్డి భారీ పూలమాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా వైసీపీ నాయకులు,ముల్లంగి రవీంద్రారెడ్డి మిత్రబృందం, వైసిపి కార్యకర్తలు భారీగా పాల్గొన్నారు.

## దామచర్ల సత్యాకు శుభాకాంక్షలు తెలియజేసిన - బెల్లం జయంత్ బాబు



టంగుటూరు (శుభోదయం న్యూస్) : నూతనంగా మారి టైం బోర్డ్ చైర్మన్ గా పదవీ బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్యకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు, స్థానిక ప్రముఖ పారిశ్రామికవేత్త, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దామచర్ల సత్య మరెన్నో ఉన్నత పదవులను అధిరోహించాలన్నారు. శనివారం అమరావతి లోని మారీ టైం బోర్డ్ కార్యాలయంలో జయంత్ బాబు మరియు ప్రముఖ వ్యాపారవేత్త మక్కెన హరిబాబు స్వయంగా సత్యను కలిసి ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా జయంత్ బాబు మాట్లాడుతూ ఆయన మరెన్నో ఉన్నత పదవులను అలంకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, ఆరికట్ల వెంకటస్వామి, దామచర్ల శ్రీధర్ తదితరులు పాల్గొనడం జరిగింది.

## శ్రీ గాయత్రి దేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారు..



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : కనిగిరి నియోజకవర్గం పామూరు పట్టణంలో ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లీ ఆలయంలో మూడవ తేదీ గురువారం నుంచి దసరా నవరాత్రులు వైభవంగా ప్రారంభమయ్యాయి. నవరాత్రుల వేడుకల్లో రెండో రోజు శ్రీ గాయత్రి దేవి



అలంకరణలో భక్తులకు శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి తల్లి దర్శనమిచ్చారు. ఉదయం నుంచి అమ్మవారికి ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. విదియ ఉభయ దాతలు అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాల స్వీకరించారు.ఆలయ ప్రధాన అర్చకులు వేద పండితులు రాయప్రోలు



తులసినాథ్,సుమంత్ లు అమ్మవారికి ప్రత్యేక అలంకరణ గావించి పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ చైర్మన్ ఏల్చూరి బాల కొండలరావు ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు సకల సౌకర్యాలు కల్పించారు. ఈ కార్యక్రమంలో దర్శి మస్తాన్ రావు, రాచూరి సురేష్, మెంట నరసింహారావు, జి రామారావు, మంచి కంటి సుబ్బారావు, కారం శెట్టి నారాయణ,సరాబు చంద్ర, విదియ ఉభయ దాతలు, ఆర్యవైశ్య ప్రముఖులు, ఆర్యవైశ్య మహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు

## ఇంద్రకీలాద్రి దుర్గా అమ్మవారిని దర్శించుకున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ (శుభోదయం న్యూస్) : పశ్చిమ రిపోర్టర్ : ఎమ్మెల్యే యలమంచిలి సత్యనారాయణ (సుజనా చౌదరి) మూడవ రోజు అయిన అన్నపూర్ణ దేవిని శనివారం దర్శించుకున్నారు. ఆలయ ఈవో కె ఎస్ రామారావు సుజనాకు స్వాగతంపలికారు .వేదపండితులు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఎమ్మెల్యే సుజనా మీడియాతో మాట్లాడుతూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో దసరా ఉత్సవాలు అత్యంత వైభవంగా జరుగుతున్నాయన్నారు . మూడో రోజు కూడా భక్తులు అధిక సంఖ్యలో అమ్మవారిని దర్శనం చేసుకున్నారని తెలిపారు.అన్నపూర్ణాదేవి అలంకరణలో ఉన్న అమ్మవారిని శనివారం 40 వేల నుంచి 50 వేల మంది భక్తులు దర్శనం చేసుకున్నారన్నారు.అమ్మవారి లడ్డూ ప్రసాదం కొరత లేకుండా భక్తులందరికీ అందేలా చూస్తున్నామన్నారు.మూడు రోజుల్లో 14,000 మంది భక్తులకు అన్నదానం అందించగలిగినందుకు ఆనందంగా ఉందన్నారు.భక్తుల సౌకర్యార్థం కాల్ సెంటర్ కూడా ఏర్పాటు చేశామన్నారు.దేవాదాయ శాఖ అధికారులు, ఇతర శాఖల అధికారులు అందరి సమష్టి కృషితో భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తున్నాం అన్నారు.ఇంకా మెరుగైన సౌకర్యాలు అందించేందుకు సలహాలు సూచనలు తీసుకుంటున్నామని తెలిపారు. సామాన్య భక్తులకు ఎక్కడా ఎలాంటి ఇబ్బంది లేకుండా దర్శనానికి ఏర్పాట్లు చేయడం జరిగిందన్నారు. అనంతరం దుర్గా ఘాటు వద్ద గల మోడల్ గెస్ట్ హౌస్ లో ఏర్పాటుచేసిన కమాండ్ కంట్రోల్ రూమ్ ను పోలీస్ కమిషనర్ ఎస్వీ రాజశేఖర్ బాబుతో కలిసి పరిశీలించారు. దసరా ఉత్సవాల నిమిత్తం భక్తుల తాకిడి ఎక్కువగా ఉన్నందున ఎలాంటి అవాంఛనీయ ఘటనలు, జరగకుండా చూడాలని చెప్పారు.

## మంచినీటి సమస్య పరిష్కారం చేయండి ఆ గ్రామంలో ఎప్పుడు నీటి సమస్యలే పరిష్కారం చూపండి మహిళలు ఆవేదన



సిద్ధవటం (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండలం మాధవరం-1 గ్రామపంచాయతీ రామకృష్ణాపురంలో గత కొన్ని రోజులుగా మంచినీళ్లు రావడం లేదని ఆ ప్రాంత మహిళలు నిరసన వ్యక్తం చేశారు మా గ్రామంలో ఎప్పుడు నీటి సమస్యలే తప్ప సమస్య పరిష్కారం చూపడం లేదని మహిళలు తెలియజేశారు గ్రామపంచాయతీ సెక్రటరీ లక్ష్మీ నరసయ్యను వివరణ కోరగా సిద్ధవటం పెన్నా నది వద్ద మాధవరం కు వచ్చే పైప్ లైన్ వద్ద సమస్య ఉందని రామకృష్ణాపురంలో నీటి సమస్య పరిష్కారం కోసం ఆ ప్రాంతానికి వెళ్లి సమస్య పరిష్కారం చేస్తానని ఆయన అన్నారు ఆ ప్రాంతంలో కొన్ని నీటి సమస్యలపై కూడా ఫిర్యాదులు వచ్చాయని అవన్నీ కూడా పూర్తిగా విచారిస్తానని నీటి సమస్య పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు

## అంగన్వాడి స్కూల్ లో గుడ్డు వివాదంపై విచారించిన ఐసిడిఎస్ సిబ్బంది



సిద్ధవటం (శుభోదయం న్యూస్) : సిద్ధవటం మండలం మాధవరం -1 గ్రామపంచాయతీ అంగన్వాడి స్కూల్లో పిల్లల పండించే గుడ్డు నాణ్యత లేదని ఫిర్యాదులు అందడంతోఉన్నత అధికారులు ఆదేశాల ప్రకారం అంగన్వాడి స్కూల్ నందు శనివారం విచారించారు అంగన్వాడి స్కూల్లో పిల్లలకు అందించే పౌష్టిక ఆహారం కోడిగుడ్డు నాణ్యత సరిగా లేవని సమస్య పరిష్కారం చూపాలని అంగన్వాడి స్కూల్లో పిల్లల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు ఈ సందర్భంగా ఐసిడిఎస్ ఏ సి డి పి సి ఓ శోభారాణి మాట్లాడుతూ పిల్లలకు అందించే కోడిగుడ్డు నాణ్యత లేవని కొంతమంది మా పై అధికారులకు ఫిర్యాదు చేయడంతో విచారణ చేపట్టామని అంగన్వాడి స్కూల్ లో పిల్లలకు అందించే కోడిగుడ్లను పరిశీలించగా కొద్దిగా నాణ్యత లోపాలు ఉన్నాయని మా పై అధికారులకు ఫిర్యాదు చేస్తామని విధులు



నిర్వహిస్తున్న అంగన్వాడి టీచర్ సుబ్బలక్ష్మిని అడిగి అన్ని వివరాలు సేకరించామని అంగన్వాడి స్కూల్ లకు కోడిగుడ్లు సరఫరా చేసే కాంట్రాక్టర్ నాణ్యత లోపం లేని కోడిగుడ్లు తీసుకొని వెరీ గుడ్లు ఇస్తామని ఆయన తెలియజేశారని ఇదే విషయాన్ని మా పై అధికారులకు తెలుపుతామని ఆమె అన్నారు ఈ కార్యక్రమంలో అంగన్వాడి సూపర్వైజర్ శ్రీవిద్య పిల్లల తల్లిదండ్రులు పాల్గొన్నారు

## కర్షక వృద్ధి పథకంలో డిపాజిట్ చేయండి అధిక వడ్డీని పొందండి

## సీఈవో గిడ్డయ్య....



తుగ్గలి (శుభోదయం న్యూస్) : ఖాతాదారులకు, రైతు సోదరులకు ఉగాది, దీపావళి పండగల సందర్భంగా కే డి సి సి బ్యాంకు వారు కర్షక వృద్ధి డిపాజిట్ పథకం(333 రోజులు) పథకం ప్రవేశపెట్టారని, ఈ పథకంలో డిపాజిట్లు చేసి అధిక వడ్డీలు పొందాలని ఉప్పర్లపల్లె వ్యవసాయ రైతు పరస్పర సహకార సంఘం సీఈఓ గిడ్డయ్య తెలిపారు. శనివారం జొన్నగిరి గ్రామం లో ని ఉప్పర్లపల్లె సొసైటీ కార్యాలయం లో కె డి సి సి బ్యాంకుల లో డిపాజిట్లు చేయాలి అనే విషయం పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సొసైటీ సీఈవో గిడ్డయ్య మాట్లాడుతూ ప్రభుత్వ రంగ సంస్థలలో డిపాజిట్లు చేస్తే అధిక వడ్డీలు చెల్లించేది కేడీసీసీ బ్యాంకులే నని ఆయన అన్నారు. దసరా, దీపావళి పండగల సందర్భంగా ఖాతాదారుల కు, రైతుల కు కర్షక వృద్ధి డిపాజిట్ పథకం (333 రోజులు) కొత్తగా కేడిసిసి ప్రవేశపెట్టిందని తెలిపారు. ఈ పథకంలో సీనియర్ సిటిజన్లకు 8.00 శాతం వడ్డీ ఉండగా ప్రస్తుతం 8.22 శాతం వడ్డీ పెంచడం జరిగిందన్నారు. అలాగే 60 సంవత్సరాల లోపు ఉన్నవారికి 7.50 శాతం వడ్డీ ఉండగా ప్రస్తుతం 7.67 శాతముకు వడ్డీ పెంచడం జరిగిందన్నారు. అలాగే డిపాజిటర్స్ కు పూర్తి భద్రతతో డిపాజిట్ ఇన్సూరెన్స్ గ్యారెంటీ సౌకర్యం రూ 5.00 లక్షల వరకు కలదున్నారు. ఈ అవకాశం 2024 నవంబర్ 1 తేదీ వరకు మాత్రమే కె డి సి సి బ్యాంక్ వారు కల్పించడం జరిగిందని తెలిపారు. అందువల్ల ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ ఉద్యోగులు నాగరాజు, సురేంద్ర ,వీరేంద్ర ,రైతులు పాల్గొన్నారు.

## టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని కి శుభాకాంక్షలు తెలిపిన కోటపాటి





ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన టిడిపి సీనియర్ నాయకులు నూకసాని బాలాజీ ని విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన ప్రముఖ పారిశ్రామికవేత్త టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి జనార్దన్ రావు. ఈ సందర్భంగా కోటపాటి మాట్లాడుతూ నూకసాని బాలాజీ అనుభవంతో రాష్ట్రంలో టూరిజం డెవలప్మెంట్ వేగంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## నేడు మంత్రి గొట్టిపాటి పర్యటన వివరాలు

సంతమాగులూరు, (శుభోదయం న్యూస్) : మండలంలోని అడవి పాలెం, పుట్ట వారి పాలెం గ్రామాలలో ఆదివారం విద్యుత్ శాఖ మంత్రి వర్యులు గౌ!శ్రీ గొట్టిపాటి రవికుమార్ పర్యటించనున్నారు. ఉదయం 10:45గం౹లకు ఎన్నెస్పీ అధికారులు,రైతులతో కలిసి అడవిపాలెం, ఏభిసి కెనాల్ 18/0పై పర్యటించెదరు. 11:45 గం౹లకు పుట్టావారిపాలెం లోని అతిథి గృహం నందు మండల ప్రజలకు,నాయకులకు,కార్యకర్తలకు అందుబాటులో ఉంటారు.

## ప్రమాదకరంగా కల్వర్టు



సంతమాగులూరు,(శుభోదయం న్యూస్): మండలంలోని మక్కని వారి పాలెం గ్రామంలో ఉత్తర బజారు సమీపంలో ఉన్నటువంటి కలవర్టుప్రమాదకరంగా మారిన పంచాయత్ అధికారులు పట్టించుకోకపోవడంతో గ్రామ ప్రజలు అధికారులపై మండిపడుతున్నారు. పంచాయతీ కార్యదర్శి కి గ్రామ ప్రజలు ఎన్నిసార్లు చెప్పినా కూడా పట్టించుకోవటం లేదని వాపోతున్నారు.

## ప్రదానికి కృతజ్ఞతలు తెలిపిన కేతనబోయిన




పిడుగురాళ్ల,(శుభోదయం న్యూస్):ప్రదాన మంత్రి నరేంద్ర మోడి 18వ విడత పీఎం కిసాన్ సమ్మాన్ నిధిని నేడు విడుదల చేసిన సందర్భంగా పల్నాడు జిల్లా భారతీయ జనతా పార్టీ ప్రధాన కార్యదర్శి కేతనబోయిన హనుమంతరావు ప్రదానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ సందర్భంగా హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 18వ విడత కిసాన్ సమ్మాన్ నిధులను నేడు మహారాష్ట్రలోని వాషిమ్ విడుదల చేసినారు. దేశంలోని 9.40 కోట్ల మంది రైతులకు 20వేల కోట్లలను నేడు రైతులు ఖాతాకు జమ చేయడం జరిగినది. ఇప్పటివరకు 3లక్షల 60 వేల కోట్లను రైతులు ఖాతాలకు జమ చేయడం జరిగినది. అంటే ఒక్కొక్క రైతుకి 36 వేల ఇప్పటివరకు అందించటం జరిగినదని,ఇది కాదా రైతులు పట్ల మోడీ జీ కి ఉన్నటువంటి నిబద్ధతకు, ప్రేమ,ఆప్యాయతలకు నిదర్శనం అన్నారు. దేశంలో రైతులను వ్యవసాయ పారిశ్రామికవేత్తలుగా తయారు చేసే వరకు భారతీయ జనతా పార్టీ నిద్రపోదు అని తెలియజేశారు. దేశంలోని కొన్ని విచ్ఛిన్నకర శక్తులు, కుహనా లౌకికవాదులు, సిద్ధాంతం లేని కాంగ్రెస్, కమ్యూనిస్టులు మోడీ తీసుకొచ్చినటువంటి రైతు చట్టాలను వ్యతిరేకించి భారతీయ రైతులకు తీవ్ర అన్యాయం చేశారని తెలియజేశారు. కాంగ్రెస్,కమ్యూనిస్టులు ఇరువురు తమ యొక్క ఫామ్ హౌస్లకు మాత్రం ప్రభుత్వాల నుండి సబ్సిడీలు పొంది, రైతులకు మాత్రం షెడ్ నెట్ లు, స్పింకలర్లను అందించే వ్యవసాయ చట్టాలను వ్యతిరేకించటం శోచనీయమని, కావున కాంగ్రెస్ కమ్యూనిస్టులకు ఈ దేశంలో స్థానం లేదు అని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ బిజెపి జిల్లా లీగల్ సెల్ కన్వీనర్, పిడుగురాళ్ల మున్సిపాలిటీ స్టాండింగ్ కౌన్సిల్ మెంబర్ ఉడత కోటేశ్వరరావు, ఆయూబ్, సైదా తదితరులు పాల్గొన్నారు.

## అద్దేపల్లి లో పొలం పిలుస్తోంది కార్యక్రమం



భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్):భట్టిప్రోలు మండలంలోని అద్దేపల్లి గ్రామంలో వ్యవసాయ శాఖ మరియు అనుబంధ శాఖల ఆధ్వర్యంలో శనివారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. వ్యవసాయాన్ని లాభసాధిగా మార్చేందుకు వ్యవసాయ



విస్తరణ కార్యక్రమం చేపట్టి రైతులకు పంటను గూర్చి సరైన అవగాహన తెలియజేయడమైనది. ఈ కార్యక్రమంలో మండల వ్యవసా యాధికారి జి మీరయ్య,జడ్పిటిసి తిరువీధులు ఉదయభాస్కరి,మాజీ వైస్ ఎంపీపీ యడ్ల జయశీలరావు తదితరులు పాల్గొన్నారు.రైతులు ఫార్మేషన్ స్కీం కింద తైవాన్స్ స్ప్రేయర్లు, ఆయిల్ ఇంజన్లు, ట్రాక్టర్ సంబంధిత పరికరాలు సబ్సిడీ ద్వారా అందించాలని రైతులు కోరారు.ఏవో మీరయ్య మాట్లాడుతూ సరైన మోతాదులో ఎరువులు, పురుగుమందులు వాడాలన్నారు. పొలాల క్షేత్ర ప్రదర్శన అనంతరం,అద్దేపల్లి రైతు సేవా కేంద్రంలో రైతులతో అవగాహన సదస్సు నిర్వహించి రైతులకు సలహాలు సూచనలు అందించారు. ఈ కార్యక్రమంలో విఏఏ ఎస్ రజిని,ఎంపీఈఓ ఆర్ నరేష్ గ్రామ రైతులు పాల్గొన్నారు.

## లిడ్ క్యాప్ చైర్మన్ ను సత్కరించిన బ్రహ్మం



భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్): ఎమ్మార్పీఎస్ మాజీ జాతీయ అధ్యక్షులు, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి పిల్లి మాణిక్యరావు లిడ్ క్యాప్ చైర్మన్ గా శుక్రవారం బాధ్యతలుచేపట్టారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ కి చెందిన,కాపు నాయకులు సోమరౌ తు బ్రహ్మేశ్వర రావు (బ్రహ్మం),చైర్మన్ గా బాధ్యతలు చేపట్టిన మాణిక్యరావును శనివారం ఆయన చాంబర్లో కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ శాలువాలతో,పూల బొకేలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీలో క్రియాశీల నాయకులుగా వ్యవహరిస్తూ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అడుగుజాడల్లో, ఆయన ఆదేశాలను తూచా తప్పకుండా పాటిస్తూ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న పెద్దలు మాణిక్యరావు కు సముచిత స్థానం లభించిందన్నారు. అదేవిధంగా రానున్న రోజుల్లో మరిన్ని గొప్ప పదవులు అలంకరించి,పార్టీ అభివృద్ధికి,రాష్ట్ర అభివృద్ధికి కృషి చేయాలని మనస్ఫూర్తిగా కోరుతున్నానని బ్రహ్మం తెలిపారు.

## శ్రీ అన్నపూర్ణాదేవిగా వాసవి అమ్మవారు



భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్):దేవి శరన్నవరాత్రి మహోత్సవాలలో భాగంగా మూడవ రోజైన శనివారం శ్రీ వాసవి మాత అమ్మవారు శ్రీ అన్నపూర్ణాదేవి అలంకారంలో భక్తులకు సాక్షాత్కరించింది. అమ్మవారికి పూజలను తూనుగుంట్ల చిత్తరంజన్ వెంకట సుబ్బారావు గుప్తా ఝాన్సీ రాణి, తూనుగుంట్ల వెంకట సుబ్బారావు సునీత, తూనుగుంట్ల వంశీకృష్ణ గౌతమి, తోనుగుంట్ల మల్లికార్జునరావు- వెంకట సుజాత,యె %శీ%దూరు కృష్ణయ్య- సూర్యప్రభ,మాటూరు రామకృష్ణ ఉమాశంకర్ గుర లక్ష్మి,కూర్మాల మురళీకృష్ణ-హరిణి కుమారి,తూనుగుంట్ల ఈశ్వరుడు- సుధారాణి,పేర్లి వెంకట రంగారావు-వెంకట శ్రీదేవి దంపతులు,మరియు తూనగుంట్ల బాల త్రిపుర సుందరిలు పూజలు నిర్వహించారు. దేవస్థాన ప్రధాన అర్చకులు వల్లూరి చరణ్ సాయి శర్మ భక్తులచే పూజలు జరిపించారు. అమ్మవారికి అలంకారాలను బూర్లె ఉమామహేశ్వరరావు, చీమకుర్తి కాశీ విశ్వనాథం,పేర్లి నరసింహారావు తూ నుగుంట్ల బాలాత్రిపుర సుందరి,మాటూరు రామనాగమురళీకృష్ణ, బూర్లే వెంకట జనార్ధన రావులు అమ్మవారికి అలంకారాలు చేయించారు.మద్దుల నారాయణ- రాజ్యలక్ష్మి,మాజేటి వెంకటేశ్వరరావు- ప్రభావతి,చందలూరి రామకోటేశ్వరరావు- శేష పద్మావతిదంపతులతో పాటు మరో11మంది ప్రసాద ద్రవ్యాలను అందించారు. లక్కీ డిపి ను భట్టిప్రోలు అద్దేపల్లి శ్రీ వాసవి ఆర్యవైశ్య యువజన సంఘం స్పాన్సర్ చేశారు.రాత్రి 7 గంటలకు తిరుమల- తిరుపతి దేవస్థానములు, దాససాహిత్య ప్రాజెక్ట్- బాలగోపాల భజన మండలి సౌజన్యంతో భట్టిప్రోలు మాతా ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ వారి ఆధ్వర్యంలో,ఆర్గనైజర్ బూర్లె అరుణ్ కుమారి, కొత్త నాగ వెంకట రవితేజ ల నేతృత్వంలో బాల బాలికలచే కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తూ నుగుంట్ల సాయిబాబా, గౌరవ అధ్యక్షులు మానేపల్లి చిన బుచ్చయ్య,కార్యదర్శి ఆలపాటి ఉపేంద్ర, కోశాధికారి మాజేటి వెంకటేశ్వరరావు, కమిటీ సభ్యులు మహిళా కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## మూడవ రోజుకు చేరిన స్వామివారి ఆరాధనోత్సవాలు



భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్):స్థానిక శ్రీ షిరిడి సాయిబాబా వారి ఆలయంలో 106వ ఆరాధనోత్సవాలు శనివారం నాటికి మూడో రోజుకు చేరాయి. ఉదయం స్వామివారి ఉత్సవ విగ్రహమునకు మధురాభిషేకం నిర్వహించి, సహస్రనామార్చన జరిపారు. పూజలో యెనుమల సుందర నాడార్-శివ పార్వతి, తూనుగుంట్ల ఉమామహేశ్వరరావు-కన్యాకుమారి,గొడవర్తి శేషగిరిరావు-నాగలక్ష్మి కుమారి దంపతులు, బట్టు పోతురాజు లు పాల్గొన్నారు. పూజలను దేవస్థాన ప్రధాన అర్చకులు మురికిపూడి దుర్గాప్రసాద్ శర్మ చేయించారు. స్వామివారికి అలంకారం ను మాజేటి రేవంత్ సాయి,బూర్లె ముఖేష్ మణి సాయి,తాళ్లపల్లి వెంకట సాయి గంగాధర్ లు చేయించారు. ప్రసాదమును ఓబుల శెట్టి రాంబాబు,ఇక్కుర్తి శ్రీనివాసరావు,బట్టు రమేష్ బాబు,చెన్నగిరి రాంబాబు మరో ఐదుగురు స్వామివారికి సమర్పించారు. ఈ కార్యక్రమాలను దేవస్థాన కమిటీ అధ్యక్షులు తమ్మన రమేష్ బాబు,కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

## శక్తి సమపార్జున కోసం దేవీ నవరాత్రులు

### -ధర్మ ప్రచారక్ హేమశంకరరావు



భట్టిప్రోలు,(శుభోదయం న్యూస్):మండలకేంద్రమైన భట్టిప్రోలు పంచాయతీ పరిధిలోని అద్దేపల్లి రామాంజనేయ నగర్(యస్టి కాలనీ)లో దేవీ నవరాత్రులు ఘనంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని శనివారం సందర్శించిన హేమశంకరరావు మాట్లాడుతూ ఆశ్వయుజ శుద్ధ పాడ్యమి నుండి నవమి వరకు శరన్నవరాత్రులుగా దేవి పూజ చేసి శక్తిని సముపార్జన చేయాలన్నారు. విజయదశమి రోజు చెడుపై మంచికి విజయంగా విజయదశమి జరుపుకోవాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ వేల్పూరి శ్రీనివాసరావు,ధర్మ ప్రచారక్ చింతల మురళీకృష్ణ,మహిళా కన్వీనర్ కుక్కల రాజ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఈ కేవైసీ తప్పనిసరిగా చేయించాలి



భట్టిప్రోలు,(శుభోదయంన్యూస్):ఈపంట నమోదు చేయించిన ప్రతి రైతు ఈ-కేవైసీ చేయించు కోవాలని బాపట్ల జిల్లా వ్యవసాయ శాఖ అధికారి వై రామకృష్ణ తెలిపారు. భట్టిప్రోలు మండలం పల్లికోన గ్రామంలో ని రైతు సేవ కేంద్రం నందు ఈ పంట నమోదు ప్రక్రియలో భాగంగా సూపర్ చెక్ వెరిఫికేషన్ నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు భట్టిప్రోలు వ్యవసాయ శాఖ అధికారి జి మీరయ్య అధ్యక్ష వహించారు. తొలుత పొలాల క్షేత్ర ప్రదర్శన నిర్వహించి, ఈ పంట నమోదు ప్రక్రియను పరిశీలించారు. ఈ కేవైసీ చేయించుకున్న రైతులలు మాత్రమే ప్రభుత్వ పథకాలకు అర్హత పొందుతారన్నారు. ఈ కార్యక్రమంలో రేపల్లె ఏడీఏ ఆర్ విజయ్ బాబు,పల్లికోన గ్రామ మాజీ సర్పంచ్ లు రాయన ప్రసాద రావు మండవ రామకోటేశ్వరరావు, గ్రామ టిడిపి నాయకులు రైతులు గ్రామ రెవెన్యూ అధికారి గ్రామ సర్వే యర్,వ్యవసాయ శాఖ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## దామచర్ల సత్యకి శుభాకాంక్షలు తెలియజేసిన ఇంటూరి రాజేష్



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):శనివారం మంగళగిరిలో ఆంధ్రప్రదేశ్ మారిటైమ్ బోర్డు కార్పొరేషన్ ఛైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్య ని కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు నియోజకవర్గం టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్.

## చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా ఆయుధ పూజ

### ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



కంచికచర్ల:(శుభోదయం న్యూస్ ):నవరాత్రుల సమయంలో ఆయుధ పూజ నిర్వహించడం ఆనవాయితీగా వస్తుంది. కాగా ఎన్టీఆర్ జిల్లా కంచికచర్ల పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఆయుధ పూజ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొని ఆయుధ పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఆయుధ పూజ అనేది నవరాత్రి పండుగలో ముఖ్యమైన



ఆచారం. ఇది దసరా (విజయదశమి) రోజున నిర్వహించబడుతుంది. దీన్ని "ఆయుధ పూజ" అని పిలుస్తారు. ఈ పూజ ఉత్సవంలో భక్తులు తమ ఆయుధాలు, యంత్రాలు, వాహనాలు, పని సాధనాలను పవిత్రంగా పూజ చేస్తారని చెప్పుకొచ్చారు. విజయదశమి సమయంలో శ్రీ రామచంద్రుడు రావణుని ఓడించి, ధర్మాన్ని స్థాపించాడు. అందువల్ల ఈ రోజు ఆయుధాలను పూజించి, తమ విజయాలను సాకారం చేసుకోవడం అనే శాస్త్రం కలిగినదన్నారు. సాంకేతికతతో పాటు పూజా విధానాలు, పౌరాణిక ప్రాముఖ్యతలు, ఇతర ఆచారాలను పాటించడం ద్వారా, భక్తులు తమ జీవితాలలో శక్తి, ధైర్యం, మరియు విజయాన్ని పొందుకోవచ్చున్నారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ హౌస్ అధికారి మరియు సిబ్బంది స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వివాహితను వేధించిన వారిపై కేసు నమోదు

పాపన్నపేట, (శుభోదయం న్యూస్) : ఒక వివాహితను కొంతకాలంగా వేధింపులకు గురిచేస్తున్న వ్యక్తి తో పాటు అతడి అన్న పై కేసు నమోదు చేసినట్లు పాపన్నపేట ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వెల్లడించారు. ఆయన సమాచారం మేరకు మండల పరిధిలోని అరికెల గ్రామానికి చెందిన గడీల శేష శైనరెడ్డి అనే వ్యక్తి తోపాటు అతడి సోదరుడు శ్రీనివాస్ రెడ్డి గత కొంతకాలంగా ఒక వివాహితను వేధింపులకు గురి చేస్తుండడంతో ఆమె ఫిర్యాదు చేసిందని ఈ మేరకు శేషశైనా రెడ్డితో పాటు అతడి అన్న శ్రీనివాస్ రెడ్డి పై కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాస్ గౌడ్ వివరించారు.


## అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులు కాదు

### కొందరు చేస్తున్న తప్పుడు ప్రచారాలను నమ్మవద్దు

### సమాచార సేకరలో జర్నలిస్టులపై ఎలాంటి వివక్షత చూపరాదు

### వివక్షత చూపే అధికారులకు గుణపాఠం తప్పదు

### డీజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి



పటాన్చెరు (శుభోదయం న్యూస్) : అక్రిడేషన్‌కి జర్నలిజానికి సంబంధం లేదని అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టులని కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని డీజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణా రెడ్డి మండిపడ్డారు. కొన్ని ప్రాంతాల్లో కొందరు దళారి జర్నలిస్టులు అక్రిడేషన్ ఉన్న జర్నలిస్టులకు మాత్రమే ప్రభుత్వ సమాచారం అందించాలని అధికారులకు,నాయకులకు వినతి పత్రాలు అందిస్తున్న విషయం తమ దృష్టికి వచ్చిందన్నారు. ఈ విషయంపై డీజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణా రెడ్డి శనివారం ఓ ప్రకటన విడుదల చేశారు. అక్రిడేషన్ అనేది ప్రభుత్వం ఇచ్చే రాయితీ కార్డు మాత్రమేనని, జర్నలిస్టులను గుర్తించే పట్టాకానే కాదని గుర్తించుకోవాలన్నారు. అక్రిడేషన్ ఉంటేనే జర్నలిస్టు అని ఎవరైనా అంటే అంతకన్నా అవివేకం మరొకటి లేదని, కొందరు చేస్తున్న ప్రచారాన్ని నమ్మి ఎవరైనా అధికారులు పాత్రికేయులకు సమాచారం ఇవ్వడంలో వివక్షత చూపరాదన్నారు. అక్రిడేషన్ పేరుతో సమాచారం అందించే విషయంలో జర్నలిస్టులపై వివక్షత చూపించే అధికారులు న్యాయస్థానాల మెట్లు ఎక్కాల్సి ఉంటుందని వివక్షత చూపే అధికారులు, నేతలను ప్రజాక్షేత్రంలో ఎండగడతామని ఈ సందర్భంగా ఆయన హెచ్చరించారు. ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాసమస్యలను వెలుగులోకి తీసుకొచ్చేవారంతా పాత్రికేయులేనన్నారు. జర్నలిస్టులకు గుర్తింపు వారి రాసే వార్తలతోపాటు వారి నిజాయితీ మాత్రమే గుర్తింపని ఈ విషయాన్ని అధికారులు,నేతలు గుర్తించాలన్నారు. అక్రిడేషన్ అంగట్లో సరుకులా తయారయిందని అక్రిడేషన్ ఉన్నవారంతా జర్నలిస్టులంటే ఒప్పుకోవాల్సిన అవసరం లేదన్నారు. చాలా ప్రాంతాల్లో అక్రిడేషన్ నాన్ జర్నలిస్టుల చేతిలో ఉన్న విషయాన్ని మరవరాదన్నారు. ఎవరైనా ఎక్కడ్కైనా అక్రిడేషన్ పేరుతో సమాచారం అందించే విషయంలో వివక్షత చూపితే తమ దృష్టికి తీసుకరావాలని అలాంటి వారి విషయాన్ని న్యాయస్థానాల్లో తేలుస్తామని ఈ సందర్భంగా డీజేఎఫ్ జాతీయ అధ్యక్షుడు మానసాని కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.

# రెడ్డి సంఘం స్లాబ్ నిర్మాణానికి 6,01,116 రూపాయల విరాళం

## చిమ్ముల బ్రదర్స్, సిజిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు




గుమ్మడిదల (శుభోదయం న్యూస్) : గుమ్మడిదల మండల కేంద్రంలో నూతనంగా నిర్మిస్తున్న రెడ్డి సంఘం భవనం స్లాబ్ నిర్మాణానికి సంబంధించిన రెడ్డి మిక్స్ మెటీరియల్ కు గుమ్మడిదల గ్రామ మాజీ సర్పంచ్ చిమ్ముల నరసింహారెడ్డి కుమారులు సిజిఆర్ ట్రస్ట్ వ్యవస్థాపకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, ట్రస్ట్ వైస్ చైర్మన్ చిమ్ముల నరేందర్ రెడ్డి ఆరు లక్షల రూపాయల చెక్కును రెడ్డి సంఘం అధ్యక్షులు జగ్గారెడ్డి, బాల్ రెడ్డికి అందజేశారు. ఈ కార్యక్రమంలో చిమ్ముల దేవేందర్ రెడ్డి, ప్రకాష్ రెడ్డి రవీందర్ రెడ్డి, పొన్నాల శ్రీనివాస్ రెడ్డి మల్లారెడ్డి రవీందర్ రెడ్డి ,చంద్రారెడ్డి, మల్లారెడ్డి, రామ్ రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి ,మహేష్ రెడ్డి ,శ్రీధర్ రెడ్డి, మల్లారెడ్డి సంఘం సభ్యులు పాల్గొన్నారు.

# ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే మూడవ రోజు పూర్తి ఖమ్మం నాచారం....



దోమ (శుభోదయం న్యూస్) : పైలెట్ ప్రాజెక్టు క్రింద మూడవ రోజు ఖమ్మం నాచారం గ్రామ పంచాయతీ లో ఇళ్ల సంఖ్య 102 పాత కుటుంబలు, 46 కొత్త కుటుంబలు మొత్తం 148 ఇళ్ల ను ఫ్యామిలీ డిజిటల్ కార్డు సర్వే పూర్తి చేయటం జరిగింది. ఈ సర్వే కార్యక్రమలో ఎంపిడిఓ మహేష్ బాబు, తహసీల్దార్ పురుషోత్తం, ఎంపిఒ సోమలింగం, సుదర్శన్, పంచాయతీ కార్యదర్శులు అలీం, జమిల్, వినోద్, జమీర్, శ్రీనివాస్, సీసీ ఆంజమ్మ, అనిత, ఆశ శోభ, అలివేలు మరియు మాజీ సర్పంచ్ యాదయ్య, శాంతి కుమార్,మరియు గ్రామస్థులు పాల్గొన్నారు....

# ఘనంగా గడ్డం వెంకటస్వామి (కాకా) జయంతి.....



దోమ (శుభోదయం న్యూస్) : ఈ రోజు తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కార్యకమాలలో భాగంగా మండల పరిషత్ కార్యాలయం దోమ నందు కేంద్ర మంత్రి మరియు పార్లమెంటు సభ్యులు కీర్తి శేషులు గడ్డం వెంకటస్వామి జయంతి కార్యక్రమం మండల పరిషత్ కార్యాలయ సిబ్బంది మరియు పంచాయతీ కార్యదర్శులు మరియు సిబ్బందితో కలిసి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ మహేశ్ బాబు, సోమలింగం, పర్యవేక్షకులు నరేందర్, దస్థయ్య , పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు....



# నూకసాని బాలాజీకి శుభాకాంక్షలు తెలియజేసిన ఇంటూరి రాజేష్

కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా శనివారం బాధ్యతలు స్వీకరించిన నూకసాని బాలాజీని విజయవాడ లో వారి ఛాంబర్లో కలిసి శు భాకాంక్షలు తెలియజేసిన కందుకూరు నియోజకవర్గం టీడీపీ నెల్లూరు పార్లమెంట్ ఉపాధ్యక్షులు ఇంటూరి రాజేష్

# మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులకు పిపిఈ కిట్లు పంపిణీ చేసిన శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శు భోదయం న్యూస్) : కందుకూరు పురపాలక సంఘంలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికులకు శనివారం ఉదయం పురపాలక సంఘ కార్యాలయంలో శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు %ౡాజు% కిట్ల ను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, కరోనా



సమయంలో పారిశుద్ధ్య కార్మికులు చేసిన కర్తవ్య నిర్వహణ శ్లాగనీయమన్నారు. శానిటేషన్ వర్కర్లపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు అవ్యాజమైన ప్రేమ ఉందన్నారు. పారిశుధ్య కార్మికులకు ఏ కష్టం వచ్చినా, తాము అండగా ఉంటామన్నారు.కందుకూరు పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణకు అవసరమైన చోట నూతన డస్ట్ బిన్స్ ను ఏర్పాటు చేయనున్నట్లు తెలియజేశారు. గత ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చెత్త మీద పన్ను వేసిన విధానాన్ని ఎమ్మెల్యే దుయ్యబట్టారు. చెత్త పన్నును ప్రస్తుత ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు తొలగించారని గుర్తు చేశారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. ఈ కార్యక్రమాన్ని ఉద్యేశించి మునిసిపల్ కమీషనర్ అనూష మాట్లాడుతూ, స్వచ్ఛతా హి సేవ కార్యక్రమంలో విద్యార్థులను కూడా భాగస్వాములను చేసినట్లు ఆమె చెప్పారు. వారికి పారిశుద్ధ్యం పై స్లొగన్స్, వ్యాసరచన పోటీలు నిర్వహించి మెమొంటోలు, సర్టిఫికెట్లను అందజేశారు.ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ పట్టణ అధ్యక్షుడు దామా మల్లేశ్వరరావు, ఉప్పుటూరి శ్రీనివాసరావు, చదలవాడ కొండయ్య, చిలకపాటి మధుబాబు ముచ్చు శ్రీను, షేక్ రఫీ, వడ్డెళ్ళ రవిచంద్ర, మరియు ఇతర నాయకులు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు బిగ్ షాక్



స్టేట్ బ్యూరో( శుభోదయం న్యూస్)తమిళనాడులోని మదురై లో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మీద కేసు. మతాలను రెచ్చ గొట్టే వ్యాఖ్యాలు చేశారంటూ మదురై న్యాయవాది కేసు .తమిళనాడు డిప్యూటీ సిఎం వర్సెస్ ఏపీ డిప్యూటీ సిఎం మధ్య వార్ "సనాతన ధర్మం అనేది ఒక వైరస్ దాన్ని నాశనం చేస్తానని ఒక యువనేత అంటున్నాడు లాంటోళ్ళు చాలామంది చరిత్ర లో వచ్చారు పోయారంటూ" తిరుపతిలో పవన్ కళ్యాణ్ వ్యాఖ్యలుఈ వ్యాఖ్యలు.. ఉదయనిధి స్టాలిన్ ఉద్దేశించి అన్నారని ప్రచారం. దీంతో పవన్ వ్యాఖ్యలపై లెట్స్ వెయిట్ అండ్ సీ అంటూ సమాధానం ఇచ్చారు ఉదయనిధి స్టాలిన్.పవన్ టార్గెట్ గా పాత విడియోలను, ట్రోల్స్ చేస్తోంది డిఎంకే సోషియల్ మిడియా వింగ్. పవన్ కు సపోర్ట్ గా కౌంటర్ ఇస్తోంది బిజెపి వింగ్.

# సామాన్య భక్తులకు సంతృప్తికరంగా అమ్మవారి దర్శనం

## ఏదైనా సమస్యను గుర్తిస్తే తక్షణమే దిద్దుబాటు.

## జిల్లా కలెక్టర్ డా. జి.సృజన.



స్టేట్ బ్యూరో: ఎన్టీఆర్ జిల్లా: (శుభోదయం న్యూస్) : ఇంద్రకీలాద్రి శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవస్థానంలో వైభవంగా దుర్గా నవరాత్రి ఉత్సవాలు జరుగుతున్నాయి సామాన్య భక్తులకు సంతృప్తికరంగా అమ్మవారి దర్శన భాగ్యం లభించేలా చేసిన ఏర్పాట్లు మంచి ఫలితాలు ఇస్తున్నాయని జిల్లా కలెక్టర్ డా. జి.సృజన అన్నారు.జిల్లా కలెక్టర్ సృజన శనివారం క్యూలైన్లను పరిశీలించారు. భక్తులకు తాగునీరు, పాలు తదితరాల పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా సేవలు అందించాలని ఈ సందర్భంగా వివిధ శాఖల అధికారులకు సూచనలు ఇచ్చారు. ఏదైనా సమస్య ఎదురైతే వెంటనే సరిదిద్దేందుకు అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రతి డ్యూటీ పాయింట్ వద్ద అధికార బృందాలు సమన్వయంతో పనిచేస్తున్నాయని ఇదేవిధంగా నిబద్ధత క్రమశిక్షణతో పనిచేస్తూ భక్తులకు సేవలు అందించాలన్నారు. అనంతరం కలెక్టర్ జి.సృజన శ్రీ అన్నపూర్ణాదేవి అలంకృత అమ్మవారిని దర్శించుకున్నారు దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వదించి అమ్మవారి శేష వస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.

# అధికారులకు తలనొప్పిగా మారిన రేషన్ మాఫియా డాన్ రామచంద్ర రావు అనుచరుడు నిఖిల్



ఎన్టీఆర్ జిల్లా, (శుభోదయం న్యూస్) : : మైలవరం నియోజకవర్గం జి.కొండూరు పరిధిలో గత 8,సంవత్సరాలుగా అక్రమ రేషన్ వ్యాపారం చేస్తున్నఈలప్రోలు గ్రామానికి చెందిన, వల్లబరుపు నిఖిల్ ఆట కట్టించిన జి.కొండూరు పోలీసులు,లక్షల్లో వ్యాపారం వేలల్లో ముడుపులు చెల్లిస్తున్నాను,నా బండి పట్టుకున్న సాయంత్రం లోపు తీసుకెళ్లిపోతా అంటున్న వల్లబరుపు నిఖిల్.నా వయసు చిన్నదే అయితే పెద్దపెద్ద అధికారు లను శాసించే దమ్ము సత్త,నాలో ఉంది అంటూ ఇష్టానుసారంగా వ్యాఖ్యలు చేస్తున్నాడు,అంటూ స్థానిక ప్రజలు ఎద్దేవా చేస్తున్నారు,ఈ నిఖిల్ అంటున్న మాటల్లో ఎంతవరకు వాస్తవం ఉందో లేదో తెలియాల్సి ఉంది.వివరాల్లోకి వెళితే శనివారం తెల్లవారుజామున జి.కొండూరు పరిధిలో అక్రమ రేషన్ బియ్యం, మినీ లారీలో లోడ్ చేసుకొని కాకినాడ పోర్టు కు తరలిస్తూ ఉండగా స్థానికుల సమాచారంతో జి.కొండూరు పోలీసులు లారీని అడ్డుకొని జి.కొండూరు స్టేషన్ కు తరలించారు.ఇతని అక్రమ వ్యాపారాలకు అడ్డువచ్చిన రిపోర్టర్స్ ని అధికారులను ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్న పరిస్థితి నెలకొంది, ఇతనిపై గట్టి చర్యలు తీసుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు .మునుముందు ఇతని అక్రమ వ్యాపారాలకు అడ్డుకట్ట వేయాలని మైలవరం ఏ.సీ.పి వై ప్రసాద్ రావు ను కోరుచున్నా ప్రజలు.

# కొనకళ్ల నారాయణరావు అభినందన సభలో పాల్గొన్న ఎమ్మెల్యే సుజనా చౌదరి



విజయవాడ (శుభోదయం న్యూస్ )వెస్ట్ రిపోర్టర్ : మాజీ పార్లమెంటు సభ్యులు కొనకళ్ళ నారాయణరావు ఏపీఎస్, ఆర్టీసీ చైర్మన్ గా శనివారం బాధ్యతలు స్వీకరించారు.అనంతరం తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) పాల్గొని కొనకళ్ళకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం సుజనా మాట్లాడుతూ ఐదు దశాబ్దాలకు పైగా ప్రజా సేవలో ఉన్న కొనకళ్ళ నారాయణరావు ఆశయాలు, ఆలోచనలు, నేటి తరానికి స్ఫూర్తినిస్తాయన్నారు. మొదటి లిస్టులోనే నామినేటెడ్ పదవికి అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రాజకీయాలలో అనేక మెలకువలు కొనకళ్ళ దగ్గరనుంచి నేర్చుకున్నామన్నారు. కొనకళ్ళ తమ రాజకీయ గురువు అని సుజనా కొనియాడారు. ప్రతి విషయాన్ని సానుకూల దృక్పథంతో ఆలోచిస్తారని పదిమందికి సహాయపడే వ్యక్తిత్వం కొనకళ్ళదన్నారు. ఆయన మార్గదర్శకంలో ఏపీఎస్ ,ఆర్టీసీ అభివృద్ధి బాటలో పయనిస్తుందని సుజనా ఆకాంక్షించారు.

# టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ నూకసాని కి శుభాకాంక్షలు తెలిపిన గంగరాజు యాదవ్



ప్రకాశం జిల్లా బ్యూరో (శుభోదయం న్యూస్) : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన టిడిపి సీనియర్ నాయకులు నూకసాని బాలాజీ ని విజయవాడలోని ఆయన కార్యాలయంలో కలిసి ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన రాష్ట్ర టీడీపీ బీసీ సెల్ ఉపాధ్యక్షులు మూరబోయిన గంగ రాజు యాదవ్ . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూకసాని బాలాజీ అనుభవంతో రాష్ట్రంలో టూరిజం డెవలప్మెంట్ వేగంగా ముందుకు సాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పలువు టిడిపి నాయకులు పాల్గొన్నారు



# అధునాతనమైన వకుళామాత కేంద్రీయ వంటశాలను ప్రారంభించిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు

తిరుపతి: (శుభోదయం న్యూస్) : తిరుమలలో 13 కోట్ల 45 లక్షల రూపాయలతో నిర్మించిన అధునాతనమైన వకుళామాత కేంద్రీయ వంటశాలను ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం ప్రారంభించారు.వారాంతపు సెలవులు యాత్రికుల రద్దీ ఎక్కువగా ఉన్నప్పుడు, ఈ కొత్త కేంద్రీకృత వంటశాలలో లక్షా 20 వేల మంది యాత్రికులకు, అన్నప్రసాదాలు... పులిహోర, సాంబర్ రైస్, పొంగల్ ...ఉప్మా సిద్ధం చేసి సిఆర్ఓ వద్ద ఇప్పటికే ఏర్పాటు చేసిన కౌంటర్లలో అందించడానికి ప్రణాళిక రూపొందించారు.ఈ అన్నప్రసాదాలను సెంట్రల్ రిసెప్షన్ ఆఫీస్, పిఎసి- రామ్ బాగీచా విశ్రాంతి భవనం వద్ద వున్న బస్ స్టాండ్, ఔటర్ క్యూ లైన్ల వెంట ఫుడ్ కౌంటర్లలో పంపిణీ చేస్తారు.వంటశాలను ప్రారంభించిన అనంతరం

# ఫ్రీఓల్డ్ భూములు ,చుక్కల భూములపై డీటీ సమీక్ష సమావేశం



యర్రగొండపాలెం, (శుభోదయం న్యూస్) : ఫ్రీ ఓల్డ్ భూములు మరియు చుక్కల భూములకు సంబంధించి విలేజ్ రెవెన్యూ ఆఫీసర్లు, విలేజ్ రెవెన్యూ సర్వేయర్ల మరియు డిజిటల్ అసిస్టెంట్లతో నలగాటి మల్లిఖార్జున నాయుడు సమావేశం నిర్వహించారు , యర్రగొండపాలెం మండల నూతన డిప్యూటి తహాశీల్దారుగా భాద్యతలు స్వీకరించిన తరువాత నిర్వహించిన తొలి సమావేషానికి హాజరయిన వారితో గత ప్రభుత్వంలో పంపించిన ఫ్రీ ఓల్డ్ భూములకు సంబందించిన ఫైల్స్ సత్వరమే రెడి చెయలని తెలిపారు ....తహాశీల్దారు లేక పోవాడంతో నలగాటి మల్లిఖార్జున నాయుడు పాల్గొని సిబ్బందికి తగుసూచనలు జారీ చేసారు , ప్రజల భూసమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు సిబ్బంది సహాకరించాలని , తెలిపారు , ఈ సమావేషానికి హాజరు కాని వీఆర్వోలకు , సర్వేర్లకు మెమో ఇవ్వాలని అదేశించారు.

# మంచి మద్యం తెస్తున్న ముఖ్యమంత్రికి అభినందనలు



యర్రగొండపాలెం, (శుభోదయం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ప్రజల ఆరోగ్య ద్రుష్ట్యా ఆలోచించి సరసమైన ధరలతో మంచి నాణ్యమైన మద్యం అందించ నున్నారని యర్రగొండపాలెం ఎక్సయిజ్ సిఐ శ్రీనివాసారావు అన్నారు ....యర్రగొండపాలెం ఎక్సయిజ్ స్టెషన్ లో జరిగిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల మేరకు మద్యం షాపులకు ఎంతమంది అయిన టెండర్లు వేయవచ్చని ప్రభుత్వానికి మద్దతుగా అందరు భాగస్వాములు కావాలని కోరారు , యర్రగొండపాలెం ప్రొబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని యర్రగొండపాలెం మండలం 5 మద్యం షాపులు, పుల్లలచెరువు మండలంలో 3 మద్యం షాపులు, తిపురాంతకం మండలంలో 5 చొప్పున యర్రగొండపాలెం ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని మూడు మండలాలలో మొత్తం 13 షాపులకు గెజిట్ నోటిఫికేషన్ విడుదల చేయడమైనది అని తెలిపారు. ప్రతి షాప్‌కి ఎంత మంది అయిన టెండర్లు వేయవచ్చని దానికి సంబంధించి ఒక్కో టెండర్ కు 2 లక్షల రూపాయలు చెల్లించాలని తెలిపారు. యర్రగొండపాలెం పరిధిలోని షాపులకు వార్షిక లైసెన్స్ ఫీజు 65 లక్షల రూపాయలు నిర్ణయించారని తెలిపారు. పూర్తి వివరాలు గెజిట్ నోటిఫికేషన్ లో ఉన్నాయని తెలిపారు.

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కార్పొరేషన్ లను కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన కందుకూరు నియోజకవర్గం పలువురు టీడీపీ నాయకులు



కందుకూరు ఆర్సీ ఇంచార్జ్, (శుభోదయం న్యూస్):ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర టూరిజం డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ నూకసాని బాలాజీ విజయవాడ లోని వారి ఛాంబర్ లో కలిసి శుభాకాంక్షలు తెలియజేసిన రాష్ట్ర అధికార ప్రతినిధి షేక్ రఫీ మరియు కందుకూరు పట్టణ మాజీ అధ్యక్షులు పిడికిటి వెంకటేశ్వర్లు అనంతరం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మారిటైం బోర్డు కార్పొరేషన్ చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన దామచర్ల సత్య మంగళగిరి లోని రాయల్ కన్వర్షన్ హాల్ లో కలసి శుభాకాంక్షలు మరియు ప్రత్యేక అభినందనలు తెలిపిన షేక్ రఫీరాష్ట్ర అధికార ప్రతినిధి.. కందుకూరు పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు పిడికిటి వేంకటేశ్వర్లు ఇరువురు నాయకులను కలసి వారికి శుభాకాంక్షలు తెలియజేసి వారికి ఎల్లపుడూ ఆ దేవుడు అస్సీసులు ఉండాలని కోరుకుంటూ.వారి వారి శాఖలో వారు మంచి అభివృద్ధి సాధించి ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలని మనసారా కోరుకుంటున్నాను

# సిబిఐటి కళాశాలలో దసరా మరియు బతుకమ్మ వేడుకలు ఘనంగా నిర్వహణ





హైదరాబాద్, (శుభోదయం న్యూస్): సిబిఐటిలో దసరా మరియు బతుకమ్మ పండుగలు ప్రత్యేకంగా, ఘనంగా నిర్వహించబడ్డాయి. విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద ఎత్తున పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. విద్యార్థినిలు సంప్రదాయ వస్త్రధారణలో కళాత్మకంగా బతుకమ్మను పేర్చి, ఆటపాటలతో వేడుకలు నిర్వహించారు. బతుకమ్మ పండుగ సందర్భంగా పూలతో ముస్తాబైన బతుకమ్మను అందరూ కలిసి ఆడుతూ పాటలతో, ఉత్సాహంగా పూజలు నిర్వహించారు. తెలంగాణ సాంప్రదాయ కీర్తనలు ఆలపించడం ద్వారా పండుగ వాతావరణం మరింతగా హర్షోల్లాసంగా మారింది. విద్యార్థినులు బతుకమ్మ పాడుతూ, బతుకమ్మ చుట్టూ ఆడిన తీరు అందరినీ ఆకట్టుకుంది.కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ సి వి నరసింహులు గారు ప్రసంగిస్తూ , "బతుకమ్మ పండుగ తెలంగాణ సాంస్కృతిక ప్రత్యేకతకు, మహిళా సశక్తికరణకు ప్రాధాన్యతనిచ్చే పండుగ. ఈ విధంగా పండుగలు జరుపుకోవడం విద్యార్థులకు సాంస్కృతిక అవగాహనను కలిగిస్తుంది. విద్యార్థుల్లో ఐక్యత, ఆనందం పెంపొందించడానికి ఇటివంటి కార్యక్రమాలు ఎంతో ముఖ్యం " అని అన్నారు.దసరా పండుగను కూడా ఇదే సమయంలో ఘనంగా జరుపుకున్నారు. మహిషాసుర మర్దిని రూపంలో అమ్మవారిని పూజిస్తూ, విద్యార్థులు దసరా పండుగ విశిష్టతను గుర్తుచేసుకున్నారు. విద్యార్థులు ఉత్సాహభరితంగా పాల్గొనడం, కళాశాలలో పండుగ వాతావరణాన్ని సృష్టించింది. కార్యక్రమం చివర్లో, పాల్గొన్న అందరికీ ప్రసాదం పంపిణీ చేయడం జరిగింది.






# ఇదేం బౌలింగ్?.. హార్దిక్ శైలిపై కోచ్ అసంతృప్తి!.. ఇకపై..

దాదాపు రెండు నెలల విరామం తర్వాత టీమిండియా స్టార్ క్రికెటర్ హార్దిక్ పాండ్యా పునరాగమనం చేయనున్నాడు. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో టీ20 సందర్భంగా ఈ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ బరిలోకి దిగనున్నాడు. ఈ నేపథ్యంలో భారత జట్టు బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పర్యవేక్షణలో యువ పేస్ దళంతో కలిసి నెట్స్‌లో తీవ్రంగా శ్రమిస్తున్నాడు.

హార్దిక్ పాండ్యా శైలిపై కోచ్ అసంతృప్తి!

అయితే, హార్దిక్ పాండ్యా బౌలింగ్ శైలి పట్ల మోర్కెల్ అసంతృప్తి వ్యక్తం చేసినట్లు సమాచారం. స్టంప్స్‌నకు మరీ దగ్గరగా బంతిని విసిరే విధానాన్ని మార్చుకోవాలని హార్దిక్‌కు సూచించినట్లు తెలుస్తోంది. అదే విధంగా.. పరిగెత్తుతూ.. బాల్‌ను రిలీజ్ చేసేటపుడు కూడా ఇంకాస్త జాగ్రత్తగా వ్యవహరించాలని ఈ ఆల్‌రౌండర్‌తో మోర్కెల్ గట్టిగానే చెప్పినట్లు వార్తలు వినిపిస్తున్నాయి. తన శైలికి భిన్నంగా మోర్కెల్ కాస్త స్వరం హెచ్చించి మరీ.. పాండ్యాకు పదే పదే బౌలింగ్ యాక్షన్ గురించి హితబోధ చేసినట్లు ఇండియన్ ఎక్స్‌ప్రెస్ కథనం పేర్కొంది. అయితే, ఇందుకు పాండ్యా కూడా సానుకూలంగానే స్పందించినట్లు తెలుస్తోంది. అనంతరం.. యువ ఫాస్ట్‌బౌలర్లు అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్‌లపై మోర్కెల్ దృష్టి సారించి.. వారి చేత ప్రాక్టీస్ చేయించినట్లు సమాచారం.

సూర్యకుమార్ యాదవ్‌కు పెద్దపీట

ఇదిలా ఉంటే.. పేస్ బ్యాటరీ స్పీడ్ గన్స్‌ను తీసుకువచ్చిందంటూ ఈ బౌలర్ల ప్రాక్టీస్‌కు సంబంధించిన వీడియోను బీసీసీఐ ఎక్స్ ఖాతాలో పోస్ట్ చేసింది. కాగా హార్దిక్ పాండ్యా చివరగా శ్రీలంక పర్యటనలో భాగంగా టీ20 సిరీస్‌లో పాల్గొన్నాడు. అయితే, ఈ టూర్ సందర్భంగా భారత పొట్టి క్రికెట్ జట్టు కెప్టెన్‌గా హార్దిక్ పేరును ప్రకటిస్తారనుకుంటే.. బీసీసీఐ మాత్రం సూర్యకుమార్ యాదవ్‌కు పెద్దపీట వేసింది.

మూడు టీ20లు.. వేదికలు ఇవే

అరుదైన పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ హార్దిక్‌కు గాయాల బెడద పొంచి ఉంది కాబట్టే ఈ నిర్ణయం తీసుకున్నట్లు చీఫ్ సెలక్టర్ అజిత్ అగార్కర్ తెలిపాడు. ఇక తాజా సిరీస్ విషయానికొస్తే.. ఆదివారం(అక్టోబరు 6) నుంచి టీమిండియా- బంగ్లాదేశ్ మధ్య టీ20 సిరీస్ మొదలుకానుంది. ఇందులో భాగంగా జరిగే మూడు మ్యాచ్‌లకు గ్వాలియర్(అక్టోబరు 6), ఢిల్లీ(అక్టోబరు 9), హైదరాబాద్(అక్టోబరు 12) ఆతిథ్యం ఇవ్వనున్నాయి. ఈ క్రమంలో మొదటి టీ20 కోసం గ్వాలియర్‌కు చేరుకున్న టీమిండియా ప్రాక్టీస్‌లో తలమునకలైంది. ఇక బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్ సందర్భంగా యువ స్పీడ్ గన్ మయాంక్ యాదవ్ తొలిసారి టీమిండియా సెలక్టర్ల పిలుపు అందుకున్నాడు.

బంగ్లాతో టీ20 సిరీస్‌కు భారత జట్టు

సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజూ శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, హార్దిక్ పాండ్యా, రియాన్ పరాగ్, నితీశ్ కుమార్ రెడ్డి, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, వరుణ్ చక్రవర్తి, జితేశ్ శర్మ (వికెట్ కీపర్), అర్ష్‌దీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్.




# పాక్ కెప్టెన్‌గా ఎవరూ ఊహించని ప్లేయర్?

పాకిస్తాన్ వైట్ బాల్ కెప్టెన్సీకి స్టార్ ప్లేయర్ బాబర్ ఆజం రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వర్క్‌లోడ్ కారణంగా కెప్టెన్సీ నుంచి బాబర్ తప్పుకున్నాడు. ఈ క్రమంలో కొత్త కెప్టెన్‌ను వెతికే పనిలో పాకిస్తాన్ క్రికెట్ బోర్డు పడింది. తమ సొంత గడ్డపై జరిగే ఛాంపియన్స్ ట్రోఫీ ముందు నూతన సారథిని ఎంపిక చేయాలని పీసీబీ భావిస్తోంది. అయితే బాబర్ వారసుడిగా స్టార్ వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్ బాధ్యతలు చేపట్టనున్నట్లు వార్తలు వినిపిస్తున్నాయి. కానీ పీసీబీ నుంచి ఎటువంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే తాజాగా పాక్ కెప్టెన్సీ ఎంపిక సంబంధించి మరో ఆసక్తికర విషయం వెలుగులోకి వచ్చింది. అయితే పీసీబీ తమ జట్టు కెప్టెన్సీ రోల్ కోసం ముగ్గురు ఆటగాళ్లని షార్ట్ లిస్ట్ చేసినట్లు తెలుస్తోంది. అందులో మహ్మద్ రిజ్వాన్ పేరు లేదంట. జియో సూపర్ ఛానల్ రిపోర్ట్ ప్రకారం.. మొహ్సిన్ నఖ్వీ నేతృత్వంలోని పాక్ క్రికెట్ బోర్డు తమ కెప్టెన్సీ కోసం సౌద్ షకీల్, ఫఖర్ జమాన్ పేర్లను పరిశీలిస్తున్నట్లు సమాచారం.

కెప్టెన్‌గా అతడే?

కాగా ఫఖర్ పేరును పరిగణలోకి తీసకున్నప్పటకి బోర్డు పెద్దలు మాత్రం షకీల్ వైపే మొగ్గు చూపుతున్నట్లు తెలుస్తోంది. స్వదేశంలో బంగ్లాదేశ్‌తో జరిగిన టెస్టు సిరీస్‌లో పాక్ వైస్ కెప్టెన్‌గా షకీల్ బాధ్యతలు నిర్వర్తించాడు. పాక్ ఘోర పరాభావం పొందినప్పటకి షకీల్ మాత్రం తన ప్రదర్శనలతో ఆకట్టకున్నాడు. ఈ క్రమంలోనే తమ జట్టు వైట్ బాల్ కెప్టెన్సీని అప్పగించాలని పీసీబీ భావిస్తుందంట. మరోవైపు రిజ్వాన్ కెప్టెన్‌గా నియమించడాన్ని వర్క్‌లోడ్ కారణంగా ప్రధాన కోచ్ గ్యారీ కిర్‌స్టెన్ వ్యతిరేకిస్తున్నట్లు వినికిడి. కాగా పాక్ జట్టు స్వదేశంలో ఇంగ్లండ్ టెస్టు సిరీస్ అనంతరం పరిమిత ఓవర్ల సిరీస్ కోసం ఆస్ట్రేలియాకు వెళ్లనుంది. ఈ పర్యటనకు ముందు పాక్‌కు కొత్త కెప్టెన్ వచ్చే ఛాన్స్ ఉంది.


# టీమిండియా స్పీడ్ గన్స్... ఫైరింగ్‌కు సిద్ధం!

**బంగ్లాదేశ్‌తో టీ20 సిరీస్‌కు ముందు**

టీమిండియా పేస్ బౌలర్లు నెట్స్‌లో కఠోరంగా శ్రమిస్తు న్నారు. భారత స్పీడ్ గన్స్ అర్షదీప్ సింగ్, హర్షిత్ రాణా, మయాంక్ యాదవ్, హార్దిక్ పాండ్యా పసికూన బంగ్లాదేశ్‌పై ఫైరింగ్‌కు సిద్ధమవుతున్నారు. బౌలింగ్ కోచ్ మోర్నీ మోర్కెల్ పర్యవేక్షణలో భారత పేస్ విభాగం రాటుదేలుతుంది. టీమిండియా పేసర్లు ప్రాక్టీస్‌లో నిమగ్నమైన వీడియోను బీసీసీఐ సోషల్‌మీడియాలో పోస్ట్ చేసింది. ఈ వీడియో ప్రస్తుతం వైరలవుతుంది. కాగా, బంగ్లాదేశ్‌తో మూడు మ్యాచ్‌ల టీ20 సిరీస్ అక్టోబర్ 6 నుంచి ప్రారంభం కానున్న విషయం తెలిసిందే. ఈ సిరీస్‌లోని తొలి మ్యాచ్‌కు గ్వాలియర్‌లోని మాధవరావ్ సింధియా స్టేడియం వేదిక కానుంది. అనంతరం రెండో టీ20 అక్టోబర్ 9న న్యూఢిల్లీ వేదికగా.. మూడో టీ20 అక్టోబర్ 12న హైదరాబాద్ వేదికగా జరుగనున్నాయి.

బంగ్లాదేశ్‌తో టీ 20 సిరీస్‌కు భారత జట్టు.. అభిషేక్ శర్మ, సంజు శాం సన్, సూర్యకుమార్ యాదవ్, రియాన్ పరాగ్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, శివమ్ దూబే, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణోయ్, అర్ష దీప్ సింగ్, మ యాంక్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, జితేశ్ శర్మ, వరుణ్ చక్రవర్తి, హర్షిత్ రాణా




# డబుల్ సెంచరీ చేజార్చుకున్న అభిమన్యు ఈశ్వరన్



ముంబైతో జరుగుతున్న ఇరానీ కప్ 2024 మ్యాచ్‌లో రెస్ట్ ఆఫ్ ఇండియా ఆటగాడు అభిమన్యు ఈశ్వరన్ తృటిలో డబుల్ సెంచరీ చేజార్చుకున్నాడు. ఈశ్వరన్ 191 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద షమ్స్ ములానీ బౌలింగ్‌లో తనుశ్ కోటియన్‌కు క్యాచ్ ఇచ్చి పెవిలియన్‌కు చేరాడు. నాలుగో రోజు ప్రారంభం నుంచి జాగ్రత్తగా ఆడిన ఈశ్వరన్ అనవసర స్వీప్ షాట్ ఆడి డబుల్ సెంచరీ చేసే సువర్ణావకాశాన్ని చేజార్చుకున్నాడు. అంతకుముందే మరో ఓవర్‌నైట్ బ్యాటర్ ధృవ్ జురెల్ కూడా సెంచరీ చేసే అవకాశాన్ని చేజార్చుకున్నాడు. జురెల్ 93 పరుగుల వ్యక్తిగత స్కోర్ వద్ద షమ్స్ ములానీ బౌలింగ్‌లో? హార్దిక్ తామోర్‌కు క్యాచ్ ఇచ్చి ఔటయ్యాడు. మూడు పరుగుల స్వల్ప వ్యవధిలో రెస్ట్ ఆఫ్ ఇండియా రెండు కీలకమైన వికెట్లు కోల్పోవడంతో కష్టాల్లో పడింది. నాలుగో రోజు లంచ్ విరామం (104 ఓవర్ల తర్వాత) సమయానికి రెస్ట్ ఆఫ్ ఇండియా స్కోర్ 400/6గా ఉంది. సరాన్ష్ జైన్ (3), మానవ్ సుతార్ (2) క్రీజ్‌లో ఉన్నారు. రెస్ట్ ఆఫ్ ఇండియా ముంబై తొలి ఇన్నింగ్స్ స్కోర్‌కు ఇంకా 137 పరుగులు వెనుకపడి ఉంది. రెస్ట్ ఆఫ్ ఇండియా ఇన్నింగ్స్‌లో రుతురాజ్ గైక్వాడ్ 9, సాయి సుదర్శన్ 32, దేవ్‌దత్ పడిక్కల్ 16, ఇషాన్ కిషన్ 38 పరుగులు చేశారు. ముంబై బౌలర్లలో మోహిత్ అవస్తి, షమ్స్ ములానీ తలో రెండు వికెట్లు పడగొట్టగా.. జునెద్ ఖాన్, తనుశ్ కోటియన్ చెరో వికెట్ దక్కించుకున్నారు. ఈ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన ముంబై తొలి ఇన్నింగ్స్‌లో 537 పరుగులకు ఆలౌటైంది. సర్ఫరాజ్ ఖాన్ అజేయ డబుల్ సెంచరీతో (222) ముంబై భారీ స్కోర్ చేయడానికి దోహదపడ్డాడు. అజింక్య రహానే (97) తృటిలో సెంచరీ మిస్ చేసుకోగా.. శ్రేయస్ అయ్యర్ (57), తనుశ్ కోటియన్ (64) అర్ధ సెంచరీలతో రాణించారు. రెస్ట్ ఆఫ్ ఇండియా బౌలర్లలో ముకేశ్ కుమార్ ఐదు వికెట్లు పడగొట్టగా.. యశ్ దయాల్, ప్రసిద్ధ్ కృష్ణ తలో రెండు, సరాన్ష్ జైన్ ఓ వికెట్ దక్కించుకున్నారు.



## బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోంది



హైదరాబాద్ : బీజేపీ ప్రభుత్వం ప్రజలను భయపెట్టడంతో పాటు రాజ్యాంగాన్ని ధ్వంసం చేస్తోందని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ తీవ్ర ఆరోపణలు చేశారు. మహారాష్ట్ర లోని కొల్హాపూర్లో ఛత్రపతి శివాజీ మహారాజ్ విగ్రహ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్న రాహుల్ ఈ వ్యాఖ్యలు చేశారు. సింధుదుర్గ్ జిల్లాలోని రాజ్కోట్ కోటలో 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన ఘటనను ఉద్దేశిస్తూ.. బీజేపీ సర్కార్పై తీవ్ర విమర్శలు గుప్పించారు. "ప్రజలను భయపెడుతూ, రాజ్యాంగాన్ని, ఆయా సంస్థలను నాశనం చేస్తూ.. ఇప్పుడు ఛత్రపతి శివాజీ ఎదుట తలవంచి నమస్కరించడం వల్ల ఎలాంటి ప్రయోజనం లేదు. శివాజీ అందించిన సందేశం దేశమంతటికీ వర్తిస్తుంది. ఛత్రపతి, షాహూ మహరాజ్ లాంటి యోధులు లేకపోయి ఉంటే.. నేడు మనకు రాజ్యాంగం ఉండేది కాదు" అని ప్రధాని మోడీ ని ఉద్దేశిస్తూ రాహుల్ వ్యాఖ్యానించారు.


శివాజీ విగ్రహం కూలిన ఘటన.. నా తలవంచి క్షమాపణలు చెప్తున్నా: మోడీ

కాగా.. భారీ వర్షాల కారణంగా ఈ ఏడాది ఆగస్టులో రాజ్కోట్ కోటలో 35 అడుగుల శివాజీ విగ్రహం కుప్పకూలిన సంగతి తెలిసిందే. ఈ ఘటన రాజకీయంగా తీవ్ర దుమారం రేపింది. నాణ్యతా లోపం కారణంగా విగ్రహం కూలిపోయిందంటూ రాష్ట్ర ప్రభుత్వంపై ప్రతిపక్షాలు విమర్శలు చేశాయి. ఈ ఘటన చోటుచేసుకున్న తర్వాత రాష్ట్రంలో పర్యటించిన ప్రధాని మోడీ.. శివాజీకి తల వంచి క్షమాపణలు తెలియజేశారు. మనకు ఈ దైవం కంటే గొప్పది ఏమీ లేదన్నారు. తాజాగా కొల్హాపూర్లో శివాజీ విగ్రహాన్ని ఆవిష్కరించిన రాహుల్.. నాడు ప్రధాని ప్రసంగాన్ని ఉద్దేశిస్తూ తీవ్ర విమర్శలు గుప్పించారు.

## "ఇమ్రాన్ ఖాన్ మద్దతు నిరసనల్లో పాల్గొనండి"..


### జైశంకర్‌కి పాకిస్తాన్ నేత ఆహ్వానం..






**న్యూఢిల్లీ,:** అక్టోబర్ 15-16 తేదీల్లో పాకిస్తాన్ రాజధాని ఇస్లామాబాద్‌లో జరిగే షాంఘై కోఆపరేషన్ ఆర్గనైజేషన్ కౌన్సిల్ ఆఫ్ హెడ్స్ ఆఫ్ గవర్నమెంట్ సమావేశానికి భారతదేశం తరుపున విదేశాంగ మంత్రి ఎస్ జైశంకర్ హాజరవుతున్నారు. ఇదిలా ఉంటే, గతేడాది నుంచి జైలులో ఉన్న మాజీ ప్రధాని ఇమ్రాన్ ఖాన్‌కి మద్దతుగా, పాకిస్తాన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా పాకిస్తాన్ తెహ్రీక్ ఇ ఇన్సాఫ్(పీటీఐ) పార్టీ నేతలు, కార్యకర్తలు ఇస్లామాబాద్‌లోని డీ-చౌక్‌లో నిరసనలకు ప్లాన్ చేశారు. ఈ నేపథ్యంలో పీటీఐ పార్టీ నేత నుంచి జైశంకర్‌కి వింత ఆహ్వానం ఒకటి వచ్చింది. ఇమ్రాన్ ఖాన్‌కి మద్దతుగా చేపట్టిన నిరసనల్లో జైశంకర్ పాల్గొనాలని పీటీఐ నాయకుడు ఒకరు ఆహ్వానం పంపారు. ఖైబర్ పఖ్తుంఖ్వా ముఖ్యమంత్రి సలహాదారు ముహమ్మద్ అలీ సైఫ్ శుక్రవారం జియో న్యూస్ కార్యక్రమంలో మాట్లాడుతూ, పాకిస్తాన్ తెహ్రీక్-ఇ-ఇన్సాఫ్ నిరసనలో పాల్గొనవలసిందిగా జైశంకర్‌ని కోరారు. మా నిరసనల్లో పాల్గొనడానికి, మా ప్రజలతో మాట్లాడటానికి, పాకిస్తాన్‌లో ప్రతీ ఒక్కరూ కూడా నిరసన తెలిపే హక్కు ఉన్న బలమైన ప్రజాస్వామ్యాన్ని చూడటానికి భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌ని ఆహ్వానించాము అని సైఫ్ అన్నారు. తమ పార్టీ నిరసనని చూసి విదేశీ ప్రజలు సంతోషిస్తారని చెప్పారు. ప్రభుత్వం రాజ్యాంగానికి కట్టుబడి ఉండాలని, న్యాయవ్యవస్థ స్వతంత్రత కోసం ఒత్తిడి తేవాలని పీటీఐ నిరసన తెలుపుతోంది. ఏడాదికి పైగా జైలులో ఉన్న తమ నాయకుడు ఇమ్రాన్ ఖాన్‌ని విడుదల చేయాలని డిమాండ్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే శనివారం డి-చౌక్ వద్ద నిరసన తెలిపేందుకు పిలుపునివ్వడంతో, పాక్ భద్రతాబలగాలు, పాక్ ఆర్మీ ఇస్లామాబాద్‌లో మోహరించాయి. రాబోయే ఎస్‌సీఓ సమ్మిట్ కోసం సైన్యం అక్టోబర్ 5-17 వరకు నగరంలో పాగా వేసింది. వేరే ప్రాంతాల నుంచి నగరానికి రాకుండా ఎంట్రెన్స్, ఎగ్జిట్ మార్గాలను మూసేసింది. మొబైల్ సేవలపై ఆంక్షలు విధించారు.

## హైడ్రా చట్టబద్ధత ఆర్డినెన్స్‌కు గవర్నర్ ఆమోదం




హైదరాబాద్ : తెలంగాణ ప్రభుత్వం మరో కీలక నిర్ణయం తీసుకుంది. రేవంత్ రెడ్డి సర్కారు మున్సిపల్ చట్టంలో మార్పులు చేసింది. ఇటీవల జరిగిన కేబినెట్ భేటీలో హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించిన విషయం తెలిసిందే. హైడ్రాకు చట్టబద్ధతను కేబినెట్ ఆమోదించిన నేపథ్యంలో ఆర్డినెన్స్ పై సంతకం కోసం రాజ్‌భవన్‌కు పంపింది. హైదరాబాద్ విపత్తు స్పందన, ఆస్తుల పర్యవేక్షణ, పరిరక్షణ ఏజెన్సీ కి విస్తృతాధికారాలు కల్పిస్తూ రాష్ట్ర సర్కార్? తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌కు శనివారం తెలంగాణ గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోదం తెలిపారు. ఈ మేరకు శనివారం రాజ్‌భవన్ గెజిట్ నోటిఫికేషన్ రిలీజ్? చేసింది. అంతకుముందు హైడ్రా ఆర్డినెన్స్‌పై గవర్నర్ పలు సందేహాలు వ్యక్తం చేయగా.. పురపాలక ముఖ్య కార్యదర్శి దానకిశోర్ నివత్తి చేయడంతో తాజాగా గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ ఆమోద ముద్ర వేశారు. దీంతో ఇకపై హైడ్రా చేపట్టబోయే అన్ని కార్యకలాపాలకు చట్టబద్ధత లభించింది. ఈ చట్టాన్ని రాబోయే శాసనసభ సమావేశాల్లో ప్రవేశపెట్టి ఆమోదించనున్నట్లు తెలుస్తోంది. అప్పటివరకు హైడ్రాకు ఈ ఆర్డినెన్స్ రక్షణగా నిలవనుంది. జీహెచ్ఎంసీ చట్టంలో సవరణకు గవర్నర్ ఆమోదం తెలపగా, జీహెచ్ఎంసీ చట్టంలో కొత్తగా 374(బి) సెక్షన్ చేరుస్తూ ఆర్డినెన్స్ జారీ చేశారు. కాగా, చెరువులు, నాలాలు, ప్రభుత్వ భూములను ఆక్రమించి నిర్మించిన కట్టడాలను హైడ్రా ఇటీవల కూల్చివేసిన విషయం తెలిసిందే. దీంతో ప్రతిపక్షాలు, ప్రజా సంఘాలు హైడ్రా చట్టబద్ధతపై హైకోర్టును ఆశ్రయించాయి. దీంతో హైడ్రాకు చట్టబద్ధత కల్పించాలని ప్రభుత్వం నిర్ణయించింది. తాజాగా, గవర్నర్ ఆమోదం లభించడంతో అసెంబ్లీలో ఆమోదం తెలిపి హైడ్రాకు చట్టబద్ధతను పూర్తిస్థాయిలో తీసుకురానున్నారు. కాగా, హైదరాబాద్ నగర పరిధిలో నీటి వనరులు, ప్రభుత్వ ఆస్తులు, స్థలాలను కాపాడే ఉద్దేశంతో తెలంగాణ ప్రభుత్వం హైడ్రాను ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసింది. జులై 19న హైడ్రాను జీవో ఎంఎస్ 99 ద్వారా ఏర్పాటు చేశారు. రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లాలో పరిధిలో ఓఆర్ఆర్ వరకు ఉన్న ప్రాంతాన్ని హైడ్రా పరిధిలో చేర్చారు. ఆ తర్వాత హైడ్రాకు క్రమంగా అధికారాలను పెంచుకుంటూ వచ్చింది ప్రభుత్వం. హైడ్రాకు ప్రత్యేక అధికారాలతోపాటు సిబ్బందిని కూడా పెద్ద ఎత్తున నియమించింది. తాజాగా, గవర్నర్ ఆమోదంతో హైడ్రా.. అక్రమ నిర్మాణాలపై మరింత దూకుడును ప్రదర్శించే అవకాశం ఉంది.

## రైతన్నకు భూమీ విషయంలో భయం లేకుండా చేస్తాం..



రాబోయే రోజుల్లో ఏ ఒక్క రైతన్నకు భూమీ విషయంలో భయం లేకుండ చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. నల్లగొండ జిల్లా తిరులమగిరి -సాగర్ మండలం, నెల్లికల్ లో.. ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం ప్రవేశపెట్టిన పైలెట్ ప్రాజెక్టును మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, మాజీ సీఎల్పీ నేత జానారెడ్డి, ఎమ్మెల్యే జైవీర్ రెడ్డి స్వయంగా పరిశీలించారు. అనంతరం పొంగులేటి మాట్లాడుతూ.. మార్పు కోసం, ఇందిరమ్మ రాజ్యం కోసం పనిచేసి అధికారంలోకి వచ్చామన్నారు. యాచారం, తిరుమలగిరి మండలాలను పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేశామన్నారు. వాటి పరిష్కారంతో.. రాష్ట్ర వ్యాప్తంగా అమలు చేస్తామన్నారు. రాబోయే రోజుల్లో ఏ ఒక్క రైతన్నకు భూమీ విషయంలో భయం లేకుండా చేస్తామన్నారు. ధరణి పోర్టల్ తో బీఆర్ఎస్ ప్రభుత్వం ఆటలు ఆడిందన్నారు. ఇప్పుడు 2020 చట్టాన్ని సవరణ చేస్తూ.. ప్రజలకు అనువైన ఆర్.ఓ.ఆర్ చట్టం అమలు చేస్తామన్నారు. ఈ చట్టాల విషయంలో ప్రతిపక్ష పార్టీల సలహాలు, సూచనలు స్వీకరిస్థామన్నారు. అటవీ, రెవిన్యూ శాఖల మధ్య వివాదం ఉన్న భూమి సమస్యలు పరిష్కారం చేస్తామన్నారు. గత ప్రభుత్వం తప్పిదలతో.. భూమి లేకున్నా పాస్ పుస్తకాలు సృష్టించి రైతుబంధు పొందారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిజమైన రైతులకు లబ్ధి చేయడమే లక్ష్యమని తెలిపారు. డిసెంబర్ నాటికి అర్హులైన పేదలకు ప్రభుత్వ భూముల పంచుతామన్నారు. అధికారం కోల్పోయిన ప్రస్టేషన్ లో.. మాపై ప్రతిపక్ష పార్టీలు ఆరోపణలు చేస్తున్నారని తెలిపారు.

# జైళ్లా... కులతత్వ కూపాలా!



కులతత్వం బందీఖానాలో మగ్గుతున్న మన జైళ్లకు ఎట్టకేలకు 'విముక్తి' లభించినట్టే! రాజ్యాంగం అమల్లోకొచ్చి 74 యేళ్లవుతున్నా మనుస్మృతిని మించి ఆలోచించని మన కారాగారాల దివాంధ త్వాన్ని ఎండగడుతూ గురువారం సర్వోన్నత న్యాయస్థానం కీలక ఆదేశాలిచ్చింది. ఖైదీల పుట్టుక ఆధారంగా వారిపై వివక్ష ప్రదర్శించటం, పనులు అప్పజెప్పటం రాజ్యాంగ విరుద్ధమనీ, ఈ దురాచా రాన్ని మూడు నెలల్లో కట్టిపెట్టి ఆ సంగతి తెలియజేస్తూ నివేదికలు దాఖలు చేయాలనీ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ నేతృత్వంలోని త్రిసభ్య ధర్మాసనం రాష్ట్రాలనూ, కేంద్ర పాలిత ప్రాంతాలనూ ఆదేశించటం హర్షించదగ్గ పరిణామం. జైళ్లు సంస్కరణాలయాలంటారు. నేరాలకు పాల్పడుతూ సమాజానికి తలనొప్పిగా మారిన వ్యక్తులను సంస్కరించటం ధ్యేయంగా కారాగారాలు ఏర్పడ్డాయి. కానీ అక్కడా బయటి సమాజంలాగే కులం కుళ్లు నిండివుందనీ, దాని ఆధారంగా భయంకరమైన వివక్ష కొనసాగుతున్నదనీ... రాజ్యాంగ అధికరణలను ఉల్లంఘిస్తూ జైళ్లలో అంట రానితనం, వెట్టిచాకిరీ రాజ్యమేలుతున్నాయనీ ఆంగ్ల వెబ్‌సైట్ 'ది వైర్'లో పనిచేస్తున్న పాత్రికేయు రాలు సుకన్యా శాంత నాలుగేళ్ల క్రితం పరిశోధనాత్మక కథనం రాశారు. దాని ఆధారంగా నిరుడు సుప్రీంకోర్టులో ఆమె ప్రజాప్రయోజన వ్యాజ్యం కూడా దాఖలు చేశారు. ఆ పిటిషన్ పర్యవసానంగానే తాజా తీర్పు వెలువడింది. వలస పాలకుల హయాంలో ఎప్పుడో 1894లో రూపొందిన కారా గారాల చట్టం ఆధారంగా తయారైన మాన్యువల్‌లోని అంశాలే అన్ని జైళ్లలో అమలవుతున్నాయి. వాటిని పాలకులెవరూ పట్టించుకోలేదని కాదు. 2016లో కేంద్రం నమూనా మాన్యువల్‌ను తీసు కొచ్చింది. నిరుడు నమూనా జైళ్ల చట్టం కూడా రూపొందింది. కానీ జైళ్లు, మాన్యువల్స్ ఏమాత్రం మారలేదు. కానీ అడిగేదెవరు? నిర్బంధానికీ పుట్టకకూ, నిర్బంధానికీ నిరక్షరాస్యతకూ, నిర్బంధానికీ నిస్సహాయతకూ మధ్య అవినాభావ సంబంధం ఉన్నదని మన దేశంలో పదే పదే రుజువవుతోంది. జైలు శిక్షలు అనుభవిస్తు న్నవారు మాత్రమే కాదు, విచారణలో ఉన్న ఖైదీల్లో సైతం అత్యధికులు నిరుపేదలూ, నిరక్ష రాస్యులూ, అట్టడుగు కులాలవారూ, ఆదివాసీలూ ఉండటం యాదృచ్ఛికం కాదు. ఈ వర్గాలవారు దాదాపు 65 శాతం వరకూ ఉంటారు. ప్రపంచ దేశాల్లో ఈ వర్గాల సగటు 32 శాతానికి మించదని అనేక నివేదికలు చెబుతున్నాయి. యూపీఏ ఏలుబడిలో చేయని నేరానికి అరెస్టయి తొమ్మిదేళ్లపాటు ఢిల్లీ, మహారాష్ట్ర జైళ్లలో మగ్గిన పౌరహక్కుల నాయకుడు ప్రొఫెసర్ జీఎన్ సాయిబాబా సుప్రీంకోర్టు తీర్పు అనంతరం ఇటీవల నిర్దోషిగా విడుదలయ్యాక మీడియా సమావేశంలో ప్రధానంగా ప్రస్తావించింది జైళ్లలోని కుల వివక్ష గురించే. జైళ్లలో కుల వ్యవస్థ అమలవుతోందనీ, ఖైదీలకు కులాన్నిబట్టి పనులు ఇవ్వాలని మాన్యువల్‌లో సైతం ఉన్నదనీ ఆయన చెప్పినప్పుడు అందరూ నివ్వెరపోయారు. స్వాతంత్ర్యం వచ్చి 77 యేళ్లవుతున్నా ఈ దురాచారాలు అమలవుతున్నాయంటే బయటి సమాజంలో ఉండేవారు నమ్మలేరు. ఇవే దురాచారాలు సాధారణ పౌరులు పాటిస్తే వాటి పర్యవ సానాలు తీవ్రంగా ఉంటాయి. కఠిన శిక్షలు పడతాయి. కానీ ఎంతో నాగరికంగా కనబడే రాజ్యమే కారాగారాల్లో ఈ దారుణాలు అమలు చేయడాన్ని ఎలా అర్థం చేసుకోవాలి? ఉదాహరణకు దారి దోపిడీలు, ఇతరేతర నేరాలు చేస్తున్నవారు ఫలానా జాతులవారు గనుక వారిపై 'నేరస్త జాతులు' అనే ముద్రవేశారు వలసపాలకులు. రాజ్యాంగం అమల్లోకొచ్చాక అలాంటి దురాచారం రద్దయింది. కానీ ఇప్పటికీ జైళ్లలో సంచార, నేరస్త జాతులకు చెందినవారిగా కొందరిని వర్గీకరించి వారిని విడిగా ఉంచుతున్నారనీ, వారితో అమానవీయమైన పనులు చేయిస్తున్నారనీ సుప్రీంకోర్టు నిర్ధారించింది. అలాగే జైలు రిజిస్టర్‌లో కులం గురించిన కాలమ్ ఉండటం, ఖైదీలను కులాలవారీగా విభజించటం, అట్టడుగు కులాలవారితో మరుగుదొడ్ల శుభ్రం చేయించటం, ఇతర పారిశుద్ధ్య పనులు అప్పగించటం యథేచ్ఛగా కొనసాగుతున్నదని ధర్మాసనం గుర్తించింది. పుట్టుక ఆధారంగా వివక్ష ప్రదర్శించరాదని రాజ్యాంగంలోని 15(1) అధికరణ చెబుతోంది. 17వ అధికరణ అంటరానితనం నేరమంటున్నది. వెట్టి చాకిరీ చేయించరాదని 23వ అధికరణ అంటున్నది. ఇంకా 14వ అధికరణ పౌరులందరినీ సమానంగా చూడాలని, 21వ అధికరణ జీవించే, స్వేచ్ఛగా మసలే హక్కు కల్పించాలని నిర్దేశిస్తోంది. ఇవన్నీ ప్రాథమిక హక్కులు. ఈ హక్కులను రాజ్యమే ఉల్లంఘించటం ఎంత అపచారం! మహారాష్ట్ర మాన్యువల్ 'నేరస్త మహిళలు, వ్యభిచార మహిళలు, తార్పుడుగత్తెలు, యువ మహిళా ఖైదీలు' అంటూ విభజించిందట.'సాధారణ జైలుశిక్ష పడిన ఖైదీలు కిందికులాల వారైతే తప్ప తక్కువ స్థాయి పనులు అప్పగించరాదని ఉత్తరప్రదేశ్ మాన్యువల్ చెప్తోంది. ఫలానా కులస్తు లను మాత్రమే పారిశుద్ధ్య పనికి వినియోగించాలనీ, కిందిస్థాయి కులాలవారు వండిన ఆహారాన్ని ఆధిపత్య కులాల ఖైదీలు నిరాకరించవచ్చనీ మరో మాన్యువల్ ప్రవచిస్తోంది. వివక్ష వెనక కుల,మత విశ్వాసాలుంటే పట్టించుకోరాదని బెంగాల్ మాన్యువల్ సుద్దులు చెబుతోంది. ఇవన్నీ చూస్తే జైళ్లలో మనకు తెలియని, మన రాజ్యాంగాన్ని అపహాస్యం చేసే మరో సమాంతర వ్యవస్థ అమల వుతున్నదని అర్థమవుతుంది. ఒక సమాజ నాగరికత స్థాయిని అక్కడి జైలుని చూసి చెప్పవచ్చని విఖ్యాత రచయిత దాస్తోవిస్కీ అన్నాడు. ఇన్ని దశాబ్దాలుగా మన మధ్యే కొనసాగుతూ వచ్చిన ఈ అధమస్థాయి వ్యవస్థ మూడు నెలల్లోపు కాదు, తక్షణం రద్దు కావాలని మానవీయతగల ప్రతి ఒక్కరూ కోరుకుంటారు.

# దర్యాప్తు దారులపై దర్యాప్తు




ఎన్నికల బాండ్ల వ్యవహారంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్, పలువురు బీజేపీ జాతీయ, కర్నాటక రాష్ట్ర సీనియర్ నేతలపై బెంగళూరులో ఇటీవల నమోదైన కేసు బీజేపీ వ్యవస్థీకృత అవినీతికి మచ్చుతునక. నిర్మలమ్మ అధికార దుర్వినియోగానికి పాల్పడి ఎన్ఫోర్స్మెంట్ డైరెక్టరేట్ (ఇ.డి.)తో పారిశ్రామికవేత్తలను బెదిరించి ఎలక్టోరల్ బాండ్ల ద్వారా బీజేపీకి నిధులు సమకూర్చారన్నది అభియోగం. దేశవ్యాప్తంగా సంచలనం కలిగించిన ఈ కేసు నమోదు వెనుక జనధికార సంఘర్ష పరిషత్కు చెందిన ఆదర్శ్ ఆర్ అయ్యర్ మడమ తిప్పని పోరాటం చెప్పుకోతగ్గది. ఈ ఏడాది మార్చి 30న తిలక్నగర్ పోలీసులను ఆయన ఆశ్రయించగా పట్టించుకోలేదు. బెంగళూరు సౌత్ డిసిపి దగ్గరకెళ్లినా ఫలితం లేదు. దాంతో ఎంపీలు, ఎమ్మెల్యేలపై క్రిమినల్ కేసుల కోసం కర్నాటకలో ఏర్పాటు చేసిన ప్రత్యేక న్యాయస్థానంలో ఏప్రిల్లో ఫిర్యాదు చేయగా విచారణ జరిపి ఎఫ్ఐఆర్ నమోదుకు కోర్టు శుక్రవారం ఆదేశించిచడంతో అదే తిలక్నగర్ పోలీసులు శనివారం కేసు నమోదు చేయాల్సి వచ్చింది. కేసులో మొదటి నిందితులు (ఎ1) నిర్మలా సీతారామన్ కాగా ఎ2 ఇ.డి, ఎ3 బీజేపీ కేంద్ర పదాధికారులు, ఎ4 బీజేపీ కర్నాటక రాష్ట్ర పూర్వ అధ్యక్షుడు నళిన్కుమార్ కటీల్, ఎ5 ప్రస్తుత బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు బివై విజయేంద్ర, ఎ6 రాష్ట్ర బీజేపీ పదాధికారులు. నిందితుల జాబితాలో కేంద్రమంత్రి జెపి నడ్డా పేరు కూడా ఉందని బయటికొచ్చింది. కేంద్రంలో బీజేపీ పాలనలోకొచ్చాక కేంద్ర దర్యాప్తు సంస్థలను రాజకీయాలకు ఎంతగా బరితెగించి వాడుకుంటున్నారో చూస్తున్నాం. సిబిఐ, ఇడి వంటి వాటిని ప్రయోగించి ప్రత్యర్థి పార్టీల కీలక నాయకులను భయపెట్టి లొంగదీసుకునేందుకు ప్రయత్నించడం, దారికి రాని వారిపై కక్ష కట్టి మరీ వేధించడం, అక్రమ కేసులకు, అరెస్టులకు పాల్పడటం మోడీ ప్రభుత్వానికి నిత్యకృత్యమైపోయింది. అలాంటి నీతిబాహ్యమైన చర్యలతో పార్టీ నిధులనూ పోగేసుకుం టున్నారని తాజాగా బెంగళూరు కేసుతో ధ్రువపడింది. పారిశ్రామికవేత్తలపైనా, కార్పొరేట్ కంపెనీల అధిపతులపైనా, సిఇఓలు, మేనేజింగ్ డైరెక్టర్లు, టాప్ ఎగ్జిక్యూటివ్లపై ఇ.డి.తో దాడులు చేయించి, ఆస్తులు స్వాధీనం చేసుకొని, వివిధ పద్ధతుల్లో బెదిరించి, పార్టీ పేరిట ఎలక్టోరల్ బాండ్లను కొనిపించి రూ.8వేల కోట్లకుపైన లూటీ చేశారన్న ఫిర్యాదు దారుని అభియోగాలను చూస్తే బీజేపీ నైజమేంటో బోధపడుతుంది. ఈ దోపిడీకి కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఇ.డి.ని సాధనంగా ఉపయోగించారు. ఇది అధికార దుర్వినియోగం, క్విడ్ప్రోకో, రాజకీయ అవినీతి కాక ఇంకేమిటి బీజేపీ ప్రభుత్వం 2017లో ఎలక్టోరల్ బాండ్స్ స్కీం తెచ్చినప్పుడే విపక్షాలు సందేహించాయి. సీపీఐ(ఎం) మరికొన్ని పార్టీలు తీవ్రంగా వ్యతిరేకించాయి. ఎలక్టోరల్ బాండ్లు రాజ్యాంగ విరుద్ధమని, సమాచార హక్కు చట్ట ఉల్లంఘనేనని, క్విడ్ప్రోకోకు దారి తీస్తుందని సుప్రీంకోర్టు ఈ ఏడాది ఫిబ్రవరి 15న ఆ స్కీంను రద్దు చేసింది. ఎలక్టోరల్ బాండ్ల వివరాలను వెబ్సైట్లో ప్రజలకు బహిర్గతం చేయాలని ఎన్నికల కమిషన్ను ఆదేశించింది. అయినప్పటికీ సార్వత్రిక ఎన్నికలు ముగిసే వరకు వివరాలు బయట పెట్టకుండా ఉండేందుకు ఎస్బిఐని, ఇ.సిని మోడీ సర్కారు ఎంతగా ప్రభావితం చేసిందో యావత్ దేశం గమనించింది. బెంగళూరు కేసుతో ఎలక్టోరల్ బాండ్లపై సుప్రీంకోర్టు, ప్రతిపక్షాలు వ్యక్తపర్చిన భయాందోళనలు వాస్తవమేనని రూఢ అయింది. ఎస్బిఐ, ఇసి వివరాల మేరకు ఎలక్టోరల్ బాండ్ల అమ్మకాల ద్వారా రూ.16 వేల కోట్ల విరాళాలు పార్టీలకు అందితే వాటిలో సింహభాగం బీజేపీ గల్లాలో పడ్డాయి. దీన్నిబట్టే ఎలక్టోరల్ బాండ్లు ఎవరికి ఉపయోగపడ్డాయో అర్థమవుతుంది. పార్టీ నిధుల కోసం కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం స్వతంత్ర భారతదేశంలో మోడీ ప్రభుత్వంలోనే చోటుచేసుకుంది. తమది నిఖార్సయిన అవినీతి రహిత సచ్ఛీల పార్టీ, ప్రభుత్వం అని డబ్బా కొట్టుకొనే బీజేపీ నేతలకు, మోడీకి బెంగళూరు కేసు తిరుగులేని సవాల్. ఎఫ్ఐఆర్తోనే అంతా అయిపోలేదు. నిష్పక్షపాతంగా దర్యాప్తు జరిపి వాస్తవాలు వెలికితీసి అసలైన దోషులకు శిక్ష పడితేనే ప్రజాస్వామ్యానికి మనుగడ.

# చైనాకు అమెరికా టారిఫ్‌ల రిస్కు



చైనా తయారీ వస్తువులపై అమెరికా అత్యధికంగా టారిఫ్స్(సుంకాలు) విధించడంతో భారత్ వంటి ఇతర దేశాల మార్కెట్ల వైపు చైనా దృష్టి కేంద్రీకరిస్తుందని వాణిజ్య వర్గాలు భావిస్తున్నాయి. దీంతో భారత్ మార్కెట్లలోకి చైనా నుంచి వివిధ వస్తువుల డంపింగ్ఎక్కువవుతుందని దేశంలోని పారిశ్రామిక ఉత్పత్తి దారులు ఆందోళన చెందుతున్నారు. చైనా తయారు చేసే సోలార్ ప్యానెల్స్, ఎలక్ట్రిక్ వాహనాలు, లిథియమ్ ఐయాన్ బ్యాటరీలు, సిరంజీలు, స్టీల్ వస్తువుల దిగుమతులపై అమెరికా భారీగా సుంకాలు విధించింది. సెప్టెంబర్ 27 నుంచి ఈ టారిఫ్ విధింపు అమలులోకి వచ్చింది. ఈ పరిస్థితి భారత మార్కెట్లకు సవాలుగా మారుతుంది. చైనాతో ఏయే వస్తువుల విషయంలో మార్కెట్‌తో తీవ్రంగా పోటీపడవలసి వస్తోందో ఆయా తయారీ వస్తువులతోనే ఇప్పుడు భారత్ గట్టిగా పోటీపడక తప్పదు. ఈ పరిస్థితుల్లో మన కేంద్ర ప్రభుత్వ ఉక్కు మంత్రిత్వశాఖ కూడా చైనా డంపింగ్‌ను నివారించడానికి బేసిక్ కస్టమ్స్ డ్యూటీని వంద శాతం పెంచాలని ఆకాంక్షిస్తోంది. దీని వల్ల ప్రస్తుత కస్టమ్స్ డ్యూటీ 7.5% నుంచి 15 శాతానికి పెరుగుతుంది. చైనా నుంచి నౌకల ద్వారా భారత్‌కు అయ్యే దిగుమతుల్లో 33% స్టీల్ వస్తువులేనని ఉక్కు మంత్రిత్వశాఖ తన సమీక్షలో నిర్ధారించింది. అమెరికా వంటి ఐరోపా యూనియన్ దేశాల్లో ఏ విధంగా చైనా వస్తువులపై టారిఫ్‌లు విధించారో మన దేశంలో కూడా ఆ విధానాన్నే అమలులోకి తీసుకురావాలని ఆర్థిక మంత్రిత్వ శాఖకు ఉక్కు మంత్రిత్వశాఖ సిఫారసు చేసింది. చైనా నుంచి స్టీల్ అత్యధికంగా డంపింగ్ అవుతోందని ఉక్కు మంత్రిత్వశాఖ మొట్టమొదటిసారి గుర్తించింది. ఈ డంపింగ్ వల్ల స్వదేశీ పరిశ్రమలు గడ్డుపరిస్థితిని ఎదుర్కొంటాయని పారిశ్రామిక వర్గాలు ఆందోళన చెందడంతో ప్రభుత్వం టారిఫ్‌లను అత్యధికంగా చైనా వస్తువులపై విధించడానికి సన్నద్ధమవుతోంది. చైనా చవకగా ఉత్పత్తులను భారత్ మార్కెట్‌కు డంపింగ్ చేయడం గత కొన్నేళ్లుగా పరిపాటిగా వస్తోంది. ఇప్పుడు అమెరికా టారిఫ్‌ల భారంతో డంపింగ్ ఇంకా ఎక్కువ కావచ్చు. ఈ పరిస్థితుల్లో చైనా నుంచి భారీగా డంపింగ్ అయ్యే ఉత్పత్తులను రోజువారీ పర్యవేక్షించడానికి వాణిజ్య విభాగంలో 'వార్ రూమ్'ను ఏర్పాటు చేయడం అవసరమని గ్లోబల్ ట్రేడ్ రీసెర్చి ఇనీషియేటివ్ సంస్థాపకులు అజయ్ శ్రీ వాస్తవ సూచించారు. నవంబర్‌లో అమెరికా అధ్యక్ష ఎన్నికలు జరగనున్న సందర్భంగా బైడెన్ ప్రభుత్వం చైనా ఉత్పత్తులపై బిలియన్ల డాలర్ల టారిఫ్‌లను విధించింది. ఈ టారిఫ్‌ల భారం 7.5% నుంచి 100% స్థాయికి అమాంతంగా పెరిగిపోయింది. అయితే చైనా లేదా మరే దేశం నుంచైనా ఉత్పత్తుల డంపింగ్‌ను నియంత్రించడానికి మన దేశంలో డైరెక్టరేట్ జనరల్ ఆఫ్ ట్రేడ్ రెమెడీస్ (డిజిటిఆర్)వ్యవస్థ ఉందని కేంద్ర ప్రభుత్వ అధికారి ఒకరు వెల్లడించారు. ఒకవేళ ఎవరైనా తమ వస్తువులను డంపింగ్ చేయాలనుకుంటే దీన్ని పరిశీలించడానికి వ్యవస్థాపరమైన యంత్రాంగం ఉందని తెలిపారు. చైనా ఇప్పటికే స్టీల్‌ను భారత్‌కు అత్యధికంగా డంపింగ్ చేస్తోందని, ఇప్పుడు అమెరికా టారిఫ్‌ల ప్రభావంతో ఈ డంపింగ్ మరింత అత్యధిక స్థాయిలో జరగవచ్చని ఇండియన్ స్టీల్ అసోసియేషన్ సెక్రటరీ జనరల్ అలోక్ సహాయ్ పేర్కొన్నారు. గత ఏడాది చైనా నుంచి భారత్‌కు స్టీల్ ఉత్పత్తుల దిగుమతులు 91% వరకు పెరిగాయి. అదే విధమైన ట్రెండ్ ఈ ఏడాది కూడా కొనసాగుతుందని అలోక్ సహాయ్ సూచించారు. ఈ ఏడాది స్టీల్‌ను వినియోగించే దేశాలన్నీ చైనా స్టీల్‌కు ఆంక్షలు విధించాయి. భారత్ వంటి కొన్ని దేశాల్లో మాత్రం అలాంటి ఆంక్షలు అంతగా లేవు. అందుకనే భారత్‌కు ఎగుమతులపై ఎక్కువగా చైనా దృష్టి కేంద్రీకరిస్తోంది. భారత్ లో యాంటీ డంపింగ్ డ్యూటీ విధించడం అన్నది సుదీర్ఘ కాల ప్రక్రియ. ఇదే విషయమై వాణిజ్య ప్రతినిధులు ప్రభుత్వంతో చర్చిస్తున్నారు. గత ఆగస్టు డేటా ప్రకారం చైనాకు భారత్ నుంచి ఎగుమతులు 22.4 శాతం వరకు అంటే 1 బిలియన్ డాలర్ల విలువైన ఎగుమతులు తగ్గిపోగా, చైనా నుంచి దిగుమతులు మాత్రం 1 అంటే 10.8 బిలియన్ డాలర్ల వరకు పెరిగాయ5.5 శాతంని డేటా వెల్లడించింది. దీన్ని బట్టి చైనాపై భారత్ ఆధారపడడం కొనసాగుతూనే ఉందని చెప్పవచ్చు. ఎలెక్ట్రిక్ వాహనాలు, సోలార్ ప్యానెల్స్‌పై టారిఫ్‌లు అమెరికా పెంచడం భారత్ వంటి దేశాలకు ఏ మాత్రం ప్రయోజనం కలగదని సెంటర్ ఫర్ పబ్లిక్ పాలసీ రీసెర్చి చీఫ్ ఎగ్జిక్యూటివ్ డి.ధనురాజ్ అభిప్రాయం వెలిబుచ్చారు.